# నిజం చెపుతాం

నిజం News Voice of Truth

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 27-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 33 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి.తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు

## ఆరంతస్తుల భవనం కూలి.. ఆరుగురు సజీవ దహనం..

-ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే.. పాయం.

-సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న.. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్..



ఉమ్మడి ఖమ్మం బ్యూరో మార్చి 26 (నిజం చెపుతాం)1/70 షెడ్యూల్ చట్ట అధికారుల యొక్క నిర్లక్ష్యం మూలంగానే భద్రాచలంలో ఆరంతస్తుల భవనమ్ కుప్ప కూలి శ్రమ జీవులు సజీవ దహనం అయ్యారని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే. అని జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆరోపణ చేశారుమండల కేంద్రంలో గొంది లీలా ప్రసాదు అధ్యక్షతన బుధవారం అత్యవసర సమావేశంలో జరిగింది సమావేశానికి గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా ఐదవ షెడ్యూల్ ప్రాంతం అయినప్పటికీ భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్న ఐటీడీఏ పీవో ఆర్డీవో పంచాయతీ అధికారులకు కార్యదర్శి కి అక్రమ బిల్డింగులపై ఎన్నిసార్లు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ షెడ్యూల్ చట్టాన్ని పరిగణలోనికి తీసుకోకుండా చట్ట ఉల్లంఘనకు పాల్పడిన అధికారులే సంఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా అక్రమ బిల్లింగ్ కట్టడాలు ఏ పర్మిషన్ మీద కడుతున్నారో సంబంధిత అధికారులకే తెలియాలని సూటిగా ప్రశ్నించారు. జిల్లా మొత్తం అన్ని ఏజెన్సీ ప్రాంతాలలో అన్ని మండల కేంద్రాల్లో అక్రమ బిల్డింగులు చట్ట విరుద్ధంగా నిర్మిస్తున్న రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ ఏమాత్రం షెడ్యూల్ చట్టాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదని మంత్రుల కనుసన్నల్లో నడిచే అధికారులు ఏజెన్సీలో అవసరం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఇర్ప ప్రకాష్ పూనమ్ వరప్రసాద్ శరం రవీంద్ర శరం సుధాకర్ కంటే ప్రసాద్. కొమరం శ్రీను పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌లపై విచారణ కోసం ప్రత్యేక టీంను ఏర్పాటు చేస్తాం

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



- 2021లో నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదన్న ముఖ్యమంత్రి
- బెట్టింగ్ యాప్‌ల ఘటనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్న రేవంత్ రెడ్డి
- బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం..
- సిట్ దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశం

**బెట్టింగ్ యాప్స్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బెట్టింగ్ యాప్స్ కేసు దర్యాప్తు కోసం సిట్‌ను నియమిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గత 10 రోజులుగా ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారిస్తున్న అంశాన్ని అసెంబ్లీ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకువచ్చారు**

హైదరాబాద్,మార్చి26(నిజం చెపుతాం) గేమింగ్, బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై మాజీ మంత్రి హరీశ్ రావు లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం 2021లో ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటీవల రాష్ట్రంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని ముఖ్యమంత్రి అన్నారు.రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఆన్‌లైన్ రమ్మీ వంటి ఇతర గేమ్‌ల నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారించామని, దీని వలన సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటే చాలామందిని విచారణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఇందుకు ప్రభుత్వానికి అన్ని అధికారాలు కావాలని, ఈ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరిపేందుకు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారికి విధించే శిక్షను పెంచేందుకు వచ్చే సమావేశాల్లో సవరణ బిల్లును సభలో ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి అన్నారు.

# కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలు..

- మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన
- ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చాక మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై దృష్టి సారిస్తామన్న మంత్రి
- ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక ఎదురుదెబ్బ అన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరం
- దీనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,మార్చి26(నిజం చెపుతాం) మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన విజిలెన్స్ నివేదిక అందినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక అందిన వెంటనే మరమ్మతులపై దృష్టి సారిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు లేవనెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. డీపీఆర్‌లో షీట్ ఫైల్స్ పేర్కొన్నప్పటికీ, నిర్మాణంలో సీకెంట్ ఫైల్స్ ఉపయోగించారని తెలిపారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయి నిపుణులను భాగస్వాములను చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మూడు గంటల్లోనే తాను స్వయంగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించానని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రెండు రోజుల క్రితం పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారని తెలిపారు.ఎస్-ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక అవరోధమని, దీనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ్మిడిహట్టి ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన ప్రస్తుతం కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో, త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

## కేటీఆర్ పై రెండు కేసులు నమోదు

- నకిరేకల్ లో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం
- కేటీఆర్ తనపై ఆరోపణలు చేశారంటూ రజిత ఫిర్యాదు
- నిందితులతో తనకు సంబంధాలు ఉన్నాయని ట్వీట్ చేశారన్న రజిత



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదయ్యాయి. నకిరేకల్ లో పదో తరగతి తెలుగు క్వశ్చన్ పేపర్ లీక్ అయిందంటూ సోషల్ మీడియాలో కేటీఆర్ తప్పుడు ప్రచారం చేశారని నకిరేకల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ రజిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాస్ కాపీయింగ్ నిందితులతో తనకు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారని తన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. కేటీఆర్ తో పాటు క్రిషాంక్, కొణతం దిలీప్ తనపై తప్పుడు ఆరోపణలు చేశారని చెప్పారు. నిందితుడు చిట్ల ఆకాశ్ తన డ్రైవర్ అంటూ తప్పుడు ఆరోపణలు చేశారని తెలిపారు. ఈ క్రమంలో కేటీఆర్ పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ నేత ఉగ్గడ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుతో మరో కేసు నమోదయింది.

## పార్లమెంట్ లో నేడు ఛావా సినిమా ప్రదర్శన



మరాఠా పోరాట యోధుడు, ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ 'ఛావా' చిత్రాన్ని రూపొందించిన విషయం విదితమే. విక్కీ కౌశల్, రష్మిక మందన్నా నటించిన ఈ చిత్రం హిందీతో పాటు పలు భాషల్లో విడుదలై దేశవ్యాప్తంగా రికార్డులు సృష్టించింది. సుమారు 700 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సినిమాను పార్లమెంటులో ప్రదర్శించనున్నట్లు సమాచారం.'ఛావా' సినిమా ప్రదర్శన ఉంటుందని, ఎంపీలందరూతప్పకుండా హాజరుకావాలని ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. అయితే, ఈ సినిమా కారణంగానే ఔరంగజేబ్ సమాధిని తొలగించాలని ఇటీవల ఆందోళనలు జరిగాయని, నాగ్ పూర్ లో హింస చెలరేగిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి.

## హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను..

- తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానన్న సీతక్క
- తనకు హిందీ, ఇంగ్లిష్ రాదని చెప్పడం సరికాదన్న సీతక్క
- అక్బరుద్దీన్ ఒవైసీని ఉద్దేశించి మంత్రి సీతక్క వ్యాఖ్యలు



"నేను తెలుగు గడ్డ మీద పుట్టాను. నా మాతృభాష తెలుగు. అందుకే నేను హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడలేను. నేను తెలుగు వ్యక్తిని" అని తెలంగాణ మంత్రి సీతక్క శాసనసభలో అన్నారు. మజ్లిస్ పార్టీ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు హిందీ, ఇంగ్లిష్ రాదని చెబుతున్నారని, కానీ తాను తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానని ఆమె అన్నారు.పంచాయతీరాజ్ సవరణ బిల్లును తెలంగాణ శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. పంచాయతీరాజ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు.

## ఉప ఎన్నికలు రాబోవు

- అత్యాచారయత్నం ఘటనపై వెంటనే స్పందించామన్న ముఖ్యమంత్రి
- బీఆర్ఎస్ హయాంలో దిశ ఘటన, వామనరావు దంపతుల హత్య జరిగిందని గుర్తు చేసిన సీఎం



ఎంఎంటీఎస్ రైలులో జరిగిన అత్యాచారయత్నం ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ, ఈ ఘటనను చూపిస్తూ బీఆర్ఎస్ తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. అయితే, ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని ఆయన స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ హయాంలో దిశ ఘటన జరిగిందని, వామనరావు దంపతులను నడిరోడ్డుపై నరికి చంపారని గుర్తు చేశారు. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్ అత్యాచారం కేసులో బీఆర్ఎస్ నాయకుడి కుమారుడు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోలేదని విమర్శించారు. యువతను వ్యసనాలకు బానిస చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని ఆయన దుయ్యబట్టారు.గచ్చిబౌలిలో ఉన్న 400 ఎకరాల భూమిని దాదాపు పాతిక సంవత్సరాల క్రితం బిల్లారావు అనే ప్రైవేటు వ్యక్తికి, ఆయన సంస్థకు నాటి ప్రభుత్వం కేటాయించిందని, అప్పటి నుంచి హెచ్‌సీయూ వద్ద ఆ భూమి లేదని ముఖ్యమంత్రి తెలిపారు. 2006లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూకేటాయింపులను రద్దు చేసిందని ఆయన వెల్లడించారు. అప్పటి నుంచి ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉందని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

మాడుగుల పల్లి మండలం మార్చి 26 (నిజం చెప్తాను) మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో మా గి రజిత కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రావు వెంకట్ రెడ్డి మాజీ ఎంపిటిసి కళింగ రెడ్డి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు యాదవ్ యూత్ అధ్యక్షులు అంబేద్కర్ కందిమల్ల సందీప్ రెడ్డి కర్ణాకర్ మామిడి సైదులు అంజయ్య శ్రీకాంత్ హరీష్ రెడ్డి శోభన్ బాబు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో పాల్గొన్నారు

# ఘనంగా సాంబశివుని 14వ వర్ధంతి



వలిగొండ మార్చి 26 (నిజం చెపుతాం) బిఆర్ఎస్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ ఉద్యమ నాయకులు కునపూరి సాంబశివుడు 14వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో సాంబశివుని స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కునపూరి కవిత, ఆయన కుమార్తె, కుటుంబ సభ్యులు, అభిమానులు , జిల్లా, మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



డిండి (గుండ్లపల్లి) మార్చి 28: నిజం చేపుతాం, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు డిండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజు వెల్లడించారు ఈ కేసును సంబంధించి స్టేషన్ హౌస్ ఆఫీసర్ అందించిన వివరాల ప్రకారం బుధవారము ఉదయం సుమారు 5 గంటల ప్రాంతంలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న 2 ఇసుక ట్రాక్టర్లు నంబర్ %ూా 27 ఖదీ% 6670 మరియు %+ 05 జ% 2383 పట్టుకొని డ్రైవర్లపై కేసు నమోదు చేసుకొని టాక్టర్లను ట్రాలీలను స్వాధీనం చేసుకున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.

# డీసీపీని కలిసిన డాక్టర్ చినుకని శివప్రసాద్



చౌటుప్పల్,మార్చి 26(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో ఇటీవల జిల్లా నూతన డీసీపీగా అక్షాంశ్ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం ఆయనను తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు,సహస్ర ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఎండ తీవ్రత దృష్ట్యా డీసీపీకి సన్ స్ట్రోక్ మెడిసిన్ అందజేస్తూ ఫౌండేషన్ చేసిన కార్యక్రమల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు పాల్గొన్నారు.

# రోడ్డు బాగు చేయాలని గ్రామస్తుల విన్నపం



డిండి(గుండ్ల పల్లి) మార్చి 26 నిజం చెపుతాంన్యూస్డిండి మండల పరిధిలోని వావిల్ కోల్ (వడ్డెర గూడెం) రోడ్డు సమస్యను ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజా ప్రతినిధులు పాలకులను పలుమార్లు విన్నపించిన ఎలాంటి స్పందన లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎదురెదురు రెండు వాహనాలు కూడా సులభంగా వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. రోడ్డు మొత్తం గుంతల మయంగా మారిందని, తక్షణమే ప్రభుత్వ అధికారులు పాలకులు స్పందించి వెంటనే బిటి రోడ్డు వేయాలని కోరుతున్నారు

# "బీసీల పోరు గర్జన"వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ

**- ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జనకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వియవంతం చేయాలి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 26(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే "బీసీల పోరు గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్లను బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ, జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర



అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం మార్చి 17న అసెంబ్లీలో బీసీలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రిజర్వేషన్లను 42 శాతానికి చట్టాన్ని చేస్తూ...బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బిల్లును అసెంబ్లీతో సరిపెట్టకుండా పార్లమెంటులో కూడా బిల్లును ఆమోదం పొందేలా పంపడం జరిగింది.ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో కూడా ఆమోదం పొందడం కోసం చేపట్టే,ఈ ధర్నాలో జిల్లా వ్యాప్తంగా అన్ని బిసి కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ నాయకులు గాజుల క్రాంతి కుమార్,వలిగొండ మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు అశోక చారి,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కా వెంకటేశం,రమేష్, సదానందం,బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల గూడెం గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**- ఈనెల 28న మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాధర్న**



మోటకొండూరు: మార్చి 26(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని పిట్టలగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి గ్రామంలో ఉన్న సమస్యలపై అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశానికి కొల్లూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ...పిట్టల గూడెం గ్రామంలో సుమారు 160 కుటుంబాల ప్రజలు నివసిస్తున్నారని 550 ఓటర్లు ఉన్నారని జనాభా ప్రాతిపదికన దృష్టిలో పెట్టుకొని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి పిట్టలగూడెం గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ గ్రామం ప్రస్తుతం చాడ గ్రామ పంచాయతీ పరిధిలో నివాస గ్రామం అని ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని కొన్ని సంవత్సరాలుగా ఇప్పటి వరకు నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ బియ్యం,పెంక్షన్ తీసుకోవాలన్న తదితర అవసరాల రీత్యా వెళ్లాలన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఆ గ్రామానికి రేషన్ షాపును ఏర్పాటు చేయాలని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని రేషన్ కార్డులు అందించాలని పెన్షన్ రాని వారికి నూతన పెన్షన్ ఇవ్వాలని నూతనంగా నిర్మించుకోవడానికి మరుగు దొడ్ల సౌకర్యం కల్పించాలని అన్నారు.ఈ మధ్యకాలంలో మండలంలో సాకంపల్లి,హబీద్ నగర్ గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం చాడ నుండి పిట్టల గూడెం ఊరు చివరి వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నారని 700 మీటర్లు కలుపుకోని ఆ గ్రామం వరకు బీటీ రోడ్డు పోయాలనిమండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల కల్పించాలని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఈనెల 28వ తేదీన మోటకొండూరు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్డేబోయిన మహేందర్, గ్రామ శాఖ కార్యదర్శి కాలియా గోపాల్, కాలియా విజయ్, కాలియా యాదయ్య, గణేష్ నాయక్, యాకయ్య,శంకర్, మల్లేష్,శ్రీను,లక్ష్మి, ధర్మయ్య,అనసూర్య, అండాలు,కలమ్మ, యమునా తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే కేసుల..?

**- నిలదీస్తున్నందుకే..కర్రె ప్రవీణ్ పై అక్రమ కేసు నమోదు**

**-రాజకీయ కక్ష సాధింపులో భాగమే ఈ దుశ్చర్యలు**

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్**





యాదగిరిగుట్ట,మార్చి26(నిజంచెపుతాంయాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అక్రమాలను అడుగడుగునా అని నిలదీస్తున్నందుకే ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ పేర్కొన్నారు.బీజేపీ పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్ పై అక్రమ కేసును నిరసిస్తూ బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ చౌరస్తా వద్ద దగ్గర ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ మాట్లాడుతూ.ఆలేరు నియోజవర్గంలో రాచరిక పాలన నడుస్తుంది ఎందుకంటే గత రెండు రోజుల క్రితం ప్రవీణ్ మీడియా సమావేశంలో ఇద్దరు తాజా మాజీ కాంగ్రెస్ కౌన్సిలర్ లు వ్యాపారస్తుల నుండి డబ్బులు వసూలు చేసినట్టు అవినీతి గురించి ప్రశ్నించి స్థానిక ఎమ్మెల్యే ని వివరణ కోరగా ప్రవీణ్ మీద అక్రమంగా కేసులు బనాయించరని, ప్రజాస్వామ్య దేశంలో వాక్ స్వాతంత్ర స్వేచ్ఛ ప్రతిపక్ష నాయకులకు లేదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని వారి పైన ఎలాంటి కేసులు పెట్టకుండా ద్వంద వైఖరిని అవలంబిస్తున్నారని,చేసిన ఆరోపణలను తప్పు అని నిరూపించే దమ్ము లేక ఇలాంటి పిరికి చర్యలకు పాల్పడుతున్నారు కేసులకు వెనక్కి తీసుకునే వరకు తగ్గేది లేదని, ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అంటూ హెచ్చరించారు.మీరు హింస చేస్తా అంటే మేమేం చేతులు కట్టుకొని కూర్చులేదు ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులరా ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి మీ ఆగడాలను, దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని, మీ వైఖరి మార్చుకోకపోతే త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శీను, కాటూరి అచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, ఆకుల చంద్రమౌళి, గుంటుపల్లి సత్యనారాయణ, బోనగిరి శ్యామ్, బుచ్చిబాబు, నరేష్, కళ్లెం శ్రీను, బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరు కిష్టయ్య**



చౌటుప్పల్,మార్చి 26(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరు కిష్టయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చౌటుప్పల్ మండల పరిధిలోని జై కేసారం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం)జిల్లా కమిటీ చేపట్టిన పోరుబాట కార్యక్రమం సందర్భంగా సిపిఎం జై కేసారం నేలపట్ల గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఎల్లంకి ఎక్స్ రోడ్ నుంచి నేలపట్ల రోడ్డును సందర్శించారు.ఈ సందర్భంగా రాగీరు కిష్టయ్య మాట్లాడుతూ గ్రామాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిని పరిష్కారం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు.జై కేసారం గ్రామంలో గండి చెరువు వద్ద కల్వర్టు లేక రైతన్నలకు చాలా ఇబ్బందికరంగా మారింది అని అన్నారు.ఎల్లంకి ఎక్స్ రోడ్ నుంచి నేలపట్ల వరకు బీట్ రోడ్డు ఏర్పాటు చేయాలని,గండి చెరువు వద్ద కలవటం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు పల్లె మధు కృష్ణ,బోదాసు వెంకటేష్ నాయకులు బుట్టి కృష్ణ,బోదాస్ నరేష్ పల్లె శివకుమార్, సంజీవ,నక్క లక్ష్మయ్య,ఎడ్ల నరసింహ,బొడిగ సైదులు,వనం విజయ్ కుమార్,రుద్రగాని మధు,పొట్ట సాంబశివుడు, బోదాసు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన సంస్కరణల్లో ఏపీనే నంబర్ వన్

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ఘనత సాధించింది. డిజిటల్ ఇండియా, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్లో ఆంధ్రప్రదేశ్ నం.1గా నిలిచిందని స్కోచ్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆన్ ఇండియా తాజా నివేదిక వెల్లడించింది. ఈ నివేదికలో ఏపీ టాప్ లో ఉండగా.. గుజరాత్, తెలంగాణ, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలు తర్వాతి స్థానాలో ఉన్నాయి. పరిపాలనలో సాంకేతికతను ఉపయోగిస్తూ ప్రవేశపెట్టిన విధానాలతో ఏపీ టాప్ లో నిలిచింది.

# నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు )మార్చి 26బీకాకినాడ నగరంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం నగర పాలక సంస్థ కమిషనర్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి అనంతరం అదనపు కమిషనర్ సుధాకర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా కాకినాడ నగరంలో మార్చి 11 నుండి 20 వరకు వివిధ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను కలుసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు సిపిఎం దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు. పెన్షనర్స్ ప్యారడైజ్గా పేరుగాంచిన కాకినాడ దోమల నిలయంగా మారిపోతుందన్నారు. నగరంలో సామాన్యుల సొంతింటి కల నెరవేర్చాలని, టిడ్కో గృహాలు నిర్మాణం పూర్తి చేయాలని, స్థలం ఉన్నవారికి హౌసింగ్ లోన్ మంజూరు చేయాలన్నారు. నగరంలో వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా చూడాలని, శివారు ప్రాంతాల్లో పరిశుభ్రమైన నీరు అందించాలన్నారు. జగన్నాధపురం ఉప్పుటేరుపై మూడో వంతెన నిర్మించాలని, నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలన్నారు. నగర పాలక సంస్థ అధికారులు సాయంత్రం వేళల్లో పేటల్లో పర్యటించాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు కాకినాడ నగర పాలక సంస్థకు ఎన్నికలు నిర్వహించి ప్రజా పాలన కొనసాగించాలన్నారు.సిపిఎం దృష్టికి వచ్చిన వివిధ ప్రాంతాల సమస్యలను రాతపూర్వకంగా అదనపు కమిషనర్కు సమర్పించగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకట, నాగాబత్తుల సూర్యనారాయణ, ప్రసాద్లతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, చంద్రమళ్ళ పద్మ, వెంకట్రావు, కె సత్తిబాబు, భూలక్ష్మి, భారతి, సత్యానందం, సుధాకర్, సత్యనారాయణ, సురేష్, విజయ్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రైతు సేవా కేంద్రంలో కందులు కొనుగోలు



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:26 పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని రైతు సేవా కేంద్రాలలో కందుల కొనంగోలంనం ప్రారంభిస్తున్నట్టుగా ఎడ్లపాడు మండల వ్యవసాయ అధికారి సి.హెచ్ . సరిత తెలిపారు .దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ ఏపీ మార్క్ ఫెడ్ వారు మండలంలోని రైతు సేవా కేంద్రాలలో కందులు మరియు శనగల కొనుగోలు ప్రారంభించి ఉన్నారని, మండలంలో కంది మరియు శనగ సాగు చేస్తున్న రైతులు అందరూ విరిగా తాము సాగు చేసిన పంటకు ప్రభుత్వం వారు క్వి%శీ%టాకు కందికి -7550 /- మరియు శనగ కు 5650/- రూపాయలుగా నిర్ణయించారు అని, నిర్ణయించిన మద్దతు ధర కన్నా తక్కువ ఉన్న ఎడల వారు సమీపంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న యెడల మార్క్ ఫెడ్ వారి ద్వారా కొనుగోలు చేస్తారని తెలియజేశారు. కావున రైతులందరూ కంది మరియు శనగ పంటలను మద్దతు ధరకు అమ్ముకోవాల్సిందిగా కోరారు.

# ఆర్వోబి నిధులతో రైల్వే క్రాసింగ్ వంతెన...

– “కలెక్టర్ శన్మోహన్ సగిలి “

కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 26:- పిఠాపురంలో రూ.59.70 కోట్లతో ఆర్వోబీ పరిపాలన అనుమతులు ప్రభుత్వం మంజూరు చేసిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలోని సామర్లకోట-ఉప్పాడ రోడ్డులో రైల్వే క్రాసింగ్ వద్ద వంతెన (ఆర్వోబీ) నిర్మాణాని కి రూ.59.70 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. పిఠాపురంలో ఈ ఆర్వోబీ నిర్మాణానికి గత ఎన్నికల సమయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని, అందులో భాగంగా మంగళవారం పరిపాలన అనుమతి ఇస్తూ జి ఓ జారిచేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. తొలుత వంతెన నిర్మాణ వ్యయం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని అనంతరం దాన్ని కేంద్ర రహదారి మౌలికవసతుల నిధి (సీఆర్ఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం రీయింబర్స్మెంట్ చేస్తుందని ఆయన తెలిపారు

# చౌటుప్పల్ లో ఘోర రోడ్డు ప్రమాదం..

## - కంటైనర్ ను వెనుక నుండి ఢీకొన్న రెండు ప్రైవేటు బస్సులు
## -13 మందికి ప్రయాణికులకు తీవ్ర గాయాలు







చౌటుప్పల్,మార్చి 26(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామ పరిధి ఎపిటోమ్ వెంచర్ కు సమీపంలో విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారి65పై బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న భారీ కంటైనర్ లారీని వెనక నుంచి రెండు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఢీకొట్టాయి.ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 13 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి.చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామ సమీపంలో బుధవారం ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో విజయవాడ నుండి హైదరాబాద్ వైపు 65 వ నెంబర్ జాతీయ రహదారిపై వెళుతున్న కంటైనర్ లారీని లారీ నడుపుతున్న డ్రైవర్ రహదారిపై వెనక వస్తున్నా వాహనాలకు ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండానే నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ నడిరోడ్డుపై అకస్మాత్తుగా నెమ్మది చేయడంతో ఇదే సమయంలో వెనకనుంచి హైదరాబాద్ వైపు జాతీయ రహదారిపై వెళుతున్న ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు ముందు ఉన్న లారీని బలంగా ఢీ కొట్టింది.ఇదే సమయంలో దాని వెనుకగానే వస్తున్న మరో ట్రావెల్ బస్సు ముందున్న ట్రావెల్ బస్సును ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో మొత్తం 13 మంది తీవ్ర గాయాలపాలైనట్లు సిఐ తెలిపారు. గాయపడిన వారిలో 1).ముప్పరాజు మణికంఠ (30),2).సుజిత్ కుమార్(52),3). శ్రీపాద విజయ్(28),4).పోలుకొండ అనూష(24),5). మడి విశ్వనాథ్ (25),6).బిపిన్ నాయుడు (39),7).బిధాన్ సుతార్(52),8). రాయపు రెడ్డి వీరవాణి (35),9). ఓలేటి మౌనిక(27),10). సుధా జగన్నాథ్ (31),11).కాట్రగడ్డ సాయి చైతన్య (30),12).గడ్డం కిషోర్(33),13). కేత శివ నారాయణ (25) లు ప్రమాదంలో గాయపడినట్లు సి ఐ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి,చౌటుప్పల్ పట్టణ సీఐ మన్మధ కుమార్, ట్రాఫిక్ సీఐ విజయకుమార్, ఎస్సైలు,పోలీసు సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు.ట్రావెల్ బస్సు డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో పోలీసులు శ్రమించి అతనిని బయటికి తీసి ఆసుపత్రికి తరలించి అతని ప్రాణాలను రక్షించారు. జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

# పేద ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం

## - చౌటుప్పల్ సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి



చౌటుప్పల్,మార్చి 26(నిజం చెపుతాం):పేద ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ బిక్షమని సిపిఐ చౌటుప్పల మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం స్వాతంత్ర సమరయోధులు నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు ధర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగేడుపల్లి రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పర్యాయాలు ఎంపీగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి జిల్లాలో ఉన్న సమస్యలను పరిష్కరించారని తెలిపారు.అదేవిధంగా దున్నేవానికి భూమి కావాలని,గీసేవానికే చెట్టు కావాలని,పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని తెలిపారు.ముఖ్యంగా రాచకొండ గుట్టల్లో ఏర్పాటు చేయదలచిన ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి రద్దు చేయించిన ఘనత ధర్మ బిక్షం దే అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,గీత పని వారల సంఘం నాయకులు నీళ్ల బిక్షపతి,టంగుటూరి రాములు,పిల్లి శంకర్,రండి నరసింహ,బత్తుల సుధాకర్,దాసరి అంజయ్య. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి

## - బిజెపి ఆధ్వర్యంలో పథకాలకు దరఖాస్తుల స్వీకరణ
## - దరఖాస్తులను కలెక్టర్ మరియు ఆర్డీవో,రెవెన్యూ అధికారులకు త్వరలో అందజేత





చౌటుప్పల్,మార్చి 26(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీల తో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడిచింది.ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలు నెరవేర్చేనందున చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్వాములవారి లింగోటం గ్రామం లో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు,చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు,రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు.ఈ దరఖాస్తులను మండల రెవెన్యూ అధికారులకు,ఆర్డిఓ మరియు జిల్లా కలెక్టర్ లకు అందించడం జరుగుతుందన్నారు.ఈ పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన ప్రజల నుండి మంచి స్పందన రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్,దూడలు బిక్షం, బత్తుల జంగయ్య గౌడ్,చినుకుని మల్లేశం,శాగ చంద్రశేఖర్ రెడ్డి, బాతరాజు సత్యం,రాధారపు సత్తయ్య,కట్ట కృష్ణ,బాతరాజు ఇస్తారి,మునగాల రాజశేఖర్ రెడ్డి,లగ్గోని పాండు,దిండు భాస్కర్,పబ్బు వంశీ గౌడ్,బాతరాజు ఇస్తారి,గ్రామ శాఖ 15,16,17బూత్ అధ్యక్షులు
కేశెట్టి శ్రీనివాస్,
చేగురి లింగస్వామి, లగ్గొని పాండు గౌడ్
వనం సత్యనారాయణ,
దేవరకొండ సత్యనారాయణ, రాధారపు సత్తయ్య,
జమాల్పూర్ జహంగీర్,యాట బాలయ్య,
లోడే బిక్షమయ్య గౌడ్,యాట వెంకటేశం,పల్చం నరేష్ గౌడ్
బాతరాజు శివ,రాఘువ,
బాతరాజు కృష్ణ,కేశెట్టి సతీష్,బాతరాజు రాజు,మైసయ్య,
బాలగోని పాండు గౌడ్,లోడే మహేష్,
యాట మహేష్,
గడ్డం రాజ్ కుమార్,గంజి కుమార్,కొండ మురళి
గౌడ్,దేవరకొండ అంజనా చారి, బాతరాజు సాయి, అరూరి
శివ ఆకుల శివ,అరూరి మురళి, తేలుకుంట్ల శ్రీధర్,
తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలలో ప్రతి ఇంటికి మనమిత్ర...

## - వాట్సాప్ గవర్నెన్స్ వాడకంపై ప్రతి పౌరుడికి అవగాహన కార్యక్రమం.
## - ప్రతి పౌరుడి ఫోనులో 9552300009 నెంబరు సేవ్ చేయించండి..
## - దీనిపైన కలెక్టర్లు అందరూ చొరవ చూపాలి..
## - ప్రస్తుతం 210 సేవలు అందుబాటులో..
## - మరో పక్షం రోజుల్లో 350 సేవలు అందిస్తాం..
## - వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్లు జారీ చేయబోతున్నాం..
## - ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వెల్లడి..

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): రాష్ట్రంలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగం, వాడకంపైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం కోసం ఏప్రిల్ నెలలో ప్రతి ఇంటికీ మనమిత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని తెలిపారు. ప్రభుత్వ సిబ్బంది, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికి మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన కల్పిస్తారని, అలాగే ఆ ఇంట్లో ఉన్నవారందరి స్మార్ట్ ఫోన్లలో వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 సేవ్ చేసి, దాని ద్వారా ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్న సేవలు ఎలా పొందాలి అనే దానిపైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ అమలు గురించి వివరించారు. పౌరులెవ్వరూ కూడా ప్రభుత్వ సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కేవలం తమ స్మార్ట్ ఫోనులో ఉన్న వాట్సాప్ ద్వారానే సులభంగా పొందే అవకాశం కల్పించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ను అమల్లోకి తెచ్చిందన్నారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రభుత్వం 210 సేవలు కల్పిస్తున్నామని, మరో వారంలో రోజుల్లో ఈ సంఖ్య 250కి పెంచుతున్నామని, పక్షం రోజుల్లో 350 సేవలు అందించనున్నామన్నారు. రాబోయే రోజుల్లో దాదాపు 1000 రకాల సేవలను పౌరులకు అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పౌరులకు కావాల్సిన ధృవపత్రాలు కూడా వాట్సాప్ ద్వారా అందించనున్నామన్నారు. ఆధార్ అనుసంధానం, డిజీలాకర్ల ద్వారా తమ ధృవపత్రాలను ఏ కార్యాలయానికి వెళ్లకుండా కేవలం తమ ఫోనులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స మనమిత్ర ద్వారా ఇట్టే క్షణాల్లో పొందే సదుపాయం దీనిద్వారా కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ సర్టిఫికెట్ చట్టబద్ధమేనని అన్నారు. అధికారులు కూడా పౌరులు డిజిటల్ సర్టిఫికెట్లను చూపిస్తే మళ్లీ ఫిజికల్ సర్టిఫికెట్లు సమర్పించాలనే ఒత్తిడి చేసే పరిస్థితి ఉండదన్నారు. పౌరుడు సమర్పించిన డిజిటల్ సర్టిఫికెట్ అసలైనదా కాదా అనేది క్యూఆర్ కోడ్ ద్వారా తనిఖీ చేస్తే ఇట్టే తెలిసిపోతుందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్ పౌరులు పొందుపరిస్తే మళ్లీ అధికారులు ఫిజికల్ సర్టిఫికెట్ సమర్పించమని ఒత్తిడి చేయరాదని కోరారు.

### 9552300009కి ప్రచారం కల్పించండి..

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009కు జిల్లాల్లో, క్షేత్రస్థాయిలో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని భాస్కర్ కాటంనేని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కూడా దీనిపైన అవగాహన కల్పించాలన్నారు. ఎలా వాడాలి, ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపైన అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల్లో దీనిపైన ఒక నిరంతర శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ శాఖలు కూడా తాము వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించే సేవల్లో ఖచ్చితత్వం పాటించాలన్నారు. వర్క్ ఫ్రం హోం సర్వే కార్యక్రమం కూడా దాదాపుగా పూర్తి అయిందన్నారు. ఈ సర్వేలో ఏఏ విద్యార్హతలు ఉన్నాయనేది వర్గీకరించి దాని ప్రకారం వారికున్న నైపుణ్యాల స్థాయి ఆధారంగా వారికి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో నిర్మిస్తున్న ఆర్టీజీ భవనాల పరిరక్షణకు కూడా కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

# ఆక్రమణల తొలగింపులో వివక్ష..

**- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న బడుగులు**
**- అందరినీ సమానంగా చూడాలని డిమాండ్.**

మచిలీపట్నం,మార్చి 26,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో జరుగుతున్న ఆక్రమణల తొలగింపులో వివక్షత చోటు చేసుకుంటోందని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పట్టాణ అభివృద్ధి అంటూ ఇటీవల మచిలీపట్నంలో ఆక్రమణల తొలగింపును కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు.దశాబ్దకాలంగా డ్రైనేజీలు ఆక్రమించి ఉన్న బడ్డీ కోట్లు ను కార్పొరేషన్ అధికారులు నిర్దాక్షణ్యంగా తొలగించారు.పట్టణ మంతా ఉన్న బడ్డి కోట్లను ఈ విధంగానే చేస్తున్నారు.వేలసంఖ్యలో బడ్డీ కోట్లను ఏర్పాటుచేసుకుని వాటిపై జీవనం సాగిస్తున్న వారి సంఖ్య చెప్పలేము.ఈ ఆక్రమణల తొలగింపుని పట్టణ ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.మురుగునీటి పారుదల ఇప్పటికైనా బాగుపడుతుందిలే అని ఆశాభావంతో వున్నారు. అంత వరకు బాగానే వుంది. డ్రెయినేజీలాపై ఉన్న ఆక్రమణలు తొలగించడంలో అధికారులు వివక్షత చూపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బడ్డీ కోట్లను తొలగించారు, వాటితోపాటు పటిష్ఠంగా ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలను సైతం తొలగించారు.కానీ సమస్య ఎక్కడంటే,చిరు వ్యాపారస్తులకు వక విధంగా,బడా బాబులకు మరోవిధంగా చేస్తున్నారని ప్రజలు మండి పడుతున్నారు.స్థానిక ఈడేపల్లి ఫైర్ స్టేషన్ ప్రక్క సందులో డ్రెయినేజీ పై ఏర్పాటుచేసుకున్న బడ్డీ కోట్లను పూర్తిగా తొలగించారు.కానీ అదే డ్రెయినేజీ ని పూర్తిగా మూసి వేసి నిర్మించిన చప్టను మాత్రం తొలగించలేదు.ఒక కళ్యాణమండపం కు ఎదురుగా వున్న చప్టాను మాత్రం తొలగించలేదు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.మిగతాచోట్ల పూర్తి ఆక్రమణ తొలగిస్తే ఇక్కడ మాత్రం మొక్కుబడిగా రెండు,మూడు రాళ్ళను తొలగించి మమ అనిపించారు. స్థానిక శక్తి గుడి దగ్గర ఒక ప్రైవేటు ఆసుపత్రి ఎదురుగా డ్రెయినేజీ నీ మూసివెస్తూ చప్టను నిర్మించారు.కానీ ఈ చప్టను సైతం తొలగించలేదు.ఈ విధంగా కొన్నిచోట్ల జరిగింది.బడ్డీ కోట్లను తొలగించే టప్పుడే పూర్తిస్థాయిలో చప్తాలను ఎందుకు తొలగించటం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మున్సిపల్ ఆఫీసు రోడ్డులో డ్రెయినేజీ నీ




పూర్తిగా ఆక్రమించి సిమెంటు నిర్మాణం చేపట్టారు.వీటిని సైతం ప్రస్తుతం అలాగే ఓ ధిలేశారు.రేవతీ సెంటర్లో మాత్రం డ్రైనేజీ పై ఉన్న చప్టలను బాగానే తొలగించారు కానీ మరి శక్తి గుడికి వెళ్ళే దారిలో ఉన్న వాటిని ఎందుకు తొలగించలేదు అన్నది ప్రశ్న.కొన్నిచోట్ల వివక్షత చూపిస్తూ బడుగులపై మాత్రం కఠినంగా వుంటున్నారని చిరు వ్యాపారస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అందరినీ సమంగా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

# పన్నుల చెల్లింపులో 50శాతం వడ్డీ రాయితీ....



కాకినాడ జిల్లా పెద్దాపురం నిజం బ్యూరో( రామరాజు) మార్చి 26 :పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది.ఆస్థి పన్ను, ఖాళీస్థలం పన్ను చెల్లింపులపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ పద్మావతి చెప్పారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈ వడ్డీ మాఫీఈ నెల 31వ తేదీ వరకు ఉందన్నారు. పురపాలక సంఘమునకు చెల్లించవలిసిన ఆస్థి, ఖాళీ స్థలం పన్నులను 31వ తేదీ లోపు ఏక మొత్తంగా చేలించిన వారికి మాత్రమే వడ్డీ లో 50శాతం రాయితిని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కావున పురప్రజలు ఈ సదవకాశమును వినియోగించుకుని పురపాలక సంఘానికి చెల్లించవలిసిన ఆస్థి, ఖాళీ స్థలం పన్ను బకాయిలను 31వ తేదీ లోపు ఏక మొత్తంగా చేలించి 50శాతం వడ్డీ రాయితిని పొందాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సెలవు రోజుల్లో కూడా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసామని, మీ పన్ను బకాయిలను ఆన్ లైన్ నందు %షుషు.ఎంఎు.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా కూడా చెల్లించవచ్చునని,పన్నులును సకాలంలో చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్బంగా కమిషనర్ పద్మావతి తెలిపారు.

# సోషల్ మీడియా అరెస్ట్ లపై పోలీసులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం




నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కర్నూలు జిల్లా): కోపం వస్తున్నా నియంత్రించుకుంటున్నాం అంటూ పోలీసుల తీరుపై ఏపీ హైకోర్టు మండిపడింది. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యంగ్యంగా పోస్టులు పెడితే అరెస్ట్ చేస్తారా..? అలా అయితే సినిమా హీరోలను, విలన్ లను కూడా అరెస్ట్ చేయాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. తాజాగా గుంటూరుకు చెందిన ప్రేమ్ కుమార్ సోషల్ మీడియాలో గుంటలు పూడ్చాలి అంటే ఊరూరా టోల్ కట్టాల్సిందే అంటూ ఒక పోస్ట్ పెట్టాడు.. దీనిపై కర్నూల్ లో టీడీపీ నేత ఫిర్యాదుతో కర్నూల్ పోలీసులు గుంటూరుకు వెళ్లి ప్రేమ్ కుమార్ ను అరెస్ట్ చేశారు. పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారంటూ ప్రేమ్ కుమార్ కొడుకు హైకోర్టులో వేసిన పిటిషన్ పై విచారణ జరగగా, కోర్టు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్నూల్ సీఐ ని ఈ కేసుల్లో స్పందించినంత వేగంగా మిగతా కేసుల్లో స్పందిస్తున్నారా..? ఇప్పటి వరకు ఎన్ని కేసులను ఇలా మెరుపు వేగంతో విచారించారు అంటూ హైకోర్టు ప్రశ్నించింది.

# తాగునీటి సరఫరా, చెరువులు..లిఫ్ట్ ల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించను : మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:26లింగంగుంట్ల తాగునీటి చెరువును, కుప్పగంజివాగు లిఫ్ట్ ను పరిశీలించిన ప్రత్తిపాటి.తూబాడులో సీసీరోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనుల పరిశీలననియోజకవర్గంలోని తాగునీటి చెరువుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, చెరువుల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి, గట్లపై మంచి మొక్కలు పెంచాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలోని మంచినీటిచెరువును, కుప్పగంజి వాగుపై ఉన్న ఎత్తిపోతలపథకాన్ని (లిఫ్ట్) మాజీమంత్రి బుధవారం గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. 3 గ్రామాలకు తాగునీరు అందించే చెరువును జాగ్రత్తగా నిర్వహించండి. చెరువులోని పూడిక తొలగించి చుట్టూ మొక్కలు పెంచండి.చెరువులోని పూడికను వేసవిలోనే తొలగించాలని, ఎలాంటి నాచు, తూటికాడసహా, ఇతర వ్యర్థాలు లేకుండా చూడాలని, చెరువు గట్టుపై మంచి మొక్కలు పెంచాలని పుల్లారావు ఆర్.డబ్ల్యూఎస్ మరియు పంచాయతీ అధికారుల్ని ఆదేశించారు. గ్రామస్తులు కూడా చెరువును రక్షణలో ప్రభుత్వ సిబ్బందికి సహకరించాలన్నారు. చెరువుకు నీటి సరఫరాకోసం కుప్పగంజి వాగుపై రూ.25లక్షలతో ఇటీవలే మరమ్మతులు చేసిన లిఫ్ట్ ను పరిశీలించిన మాజీమంత్రి, అధికారులకు పలుసూచనలు చేశారు. లిఫ్ట్ ను జాగ్రత్తగా వినియోగించాలని, పైపులైన్ల నుంచి నీరు వృథా అవ్వకుండా చూడాలని, లీకేజ్ లను తక్షణమే సరిచేయాలని చెప్పారు. ఇటీవలే లిఫ్ట్ కు మరమ్మతుల చేసినందున మోటార్లను జాగ్రత్తగా వినియోగించాలని చెప్పారు. లిఫ్ట్ పాడైతే





తాగునీటికి ఇబ్బంది అవుతుందని, ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా పనిచేయాలన్నారు. వేసవిలో ఒక్కరోజు నీటిసరపరా నిలిచిపోయినా అనేక సమస్యలు తలెత్తుతాయనే విషయాన్ని అధికారయంత్రాంగం విస్మరించకూడదన్నారు. లిఫ్ట్ ద్వారా లింగంగుంట్ల,కావూరు, పురుషోత్తమపట్నం గ్రామాలకు తాగునీరు, 2586 ఎకరాలకు సాగునీరు అందుతుందనే నిజాన్ని గుర్తించి పనిచేయాలని మాజీమంత్రి సూచించారు. సొంతనిధులతో లిఫ్ట్ మరమ్మతు పనులు చేయించిన నీటిసంఘం అధ్యక్షులు భైరా సంజీవరావును ఆయనకు సహకరించిన లింగంగుంట్ల గ్రామ టీడీపీ నాయకులు తూబాటి కిశోర్, పెదవలి చంద్రశేఖర్, గ్రామ రైతుల్ని ప్రత్తిపాటి పేరుపేరునా అభినందించారు. సమస్యను గుర్తించి లిఫ్ట్ ను పునరుద్ధరణలో గ్రామస్తులంతా ఒకే మాటపై ఉండి పనిచేయడం నిజంగా మెచ్చుకోవాల్సిన అంశమన్నారు. సీసీ రోడ్, డ్రైనేజ్ పనుల నాణ్యతలో తేడాలొస్తే అధికారులే బాధ్యులవుతారు..నాదెండ్ల మండలంలోని తూబాడు గ్రామంలో రూ.21లక్షలతో వేస్తున్న సిమెంట్ రోడ్, నిర్మాణంలో ఉన్న డ్రైనేజ్ లను పరిశీలించిన మాజీమంత్రి, నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా రోడ్డు వేయాలని కాంట్రాక్టర్ కు, అధికారులకు సూచించారు. మెటీరియల్ లో తేడా రాకూడదని, రోడ్డు, డ్రైనేజ్ లు పూర్తయ్యాక నాణ్యతపై గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు వచ్చినా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పుల్లారావు అధికారుల్ని హెచ్చరించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల విడుదలలో కూటమిప్రభుత్వంలో ఎలాంటి సమస్యలు రావని, చేసే పనుల్లో లోపాలు లేకుండా చూడాల్సింది కాంట్రాక్టర్లు, అధికారులేనని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సాదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, తుబాటి కిషోర్, అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కష్టపడి చదవాలి



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:26 చిలకలూరిపేట మండలం పోతవరం స్థానిక కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయం బాలికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అషేరిఫ్యూన్ అధ్యక్షత వహించారు సైక్లోలజిస్ట్ అండ్ కౌన్సిలర్ సి హెచ్ ఫణింద్ర పాల్గొని మాట్లాడారు ఏ రంగంలో రాణించాలో నిర్ణయం చేసుకొని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని సూచించారు విద్యార్థులకు మానసిక దృఢత్వం కలిగి ఉండాలని సూచించారు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు ప్రస్తుత కాలంలో అన్ని రంగాల్లో పురుషులతో పాటు మహిళలు సమానంగా రానిస్తున్నారని తెలిపారు ఉన్నత స్థాయికి ఎదగెందుకు కష్టపడి చదువుకోవాలన్నారు ఈ సందర్భంగా మెంటల్ హెల్త్ అండ్ కెరియర్ గైడెన్స్ పై వివిధ అంశాలు సి హెచ్ ఫణీంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,, అషేరీఫ్యూన్ పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పెండింగ్ పనుల వేగవంతానికి చర్యలు చేపట్టండి

**- రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి వినయ్ కుమార్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (ఏలూరు): ఆంధ్రప్రదేశ్ లో నేషనల్ హైవేకి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి వినయ్ కుమార్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ మేరకు దిల్లీలోని కార్యాలయంలో అదనపు కార్యదర్శి వినయ్ కుమార్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవేకి సంబంధించి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు, నిధులు మంజూరు చేయాల్సిన అభివృద్ధి పనులు, కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలపై అదనపు కార్యదర్శి వినయ్ కుమార్ తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకుంటూ జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించి నిధుల మంజూరులో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో నూజివీడు నుంచి ముసునూరు మీదుగా ఏలూరుకు వెళ్లే ఎన్.హెచ్-216 హెచ్ రహదారిలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఫ్లై-ఓవర్ నిర్మాణం, ఎన్.హెచ్-216 రహదారిలో 70.385 వద్ద ఉన్న కల్వర్టు నిర్మాణం, మచిలీపట్నం ఓడరేవుకు కార్గో రవాణా చేసే వాహనాల వల్ల ఏర్పడే భారీ ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తుక్కులూరు నుంచి నూజివీడు మున్సిపల్ ఏరియా చివరి వరకు ఇరువైపులా 6 కి.మీ సర్వీస్ రోడ్డు కనెక్టివిటీ, నూజివీడు నుంచి ముసునూరు మీదుగా ఏలూరు కూడలి వరకు ఫ్లైఓవర్ నిర్మాణం, తుక్కులూరు వద్ద నుంచి హనుమాన్ జంక్షన్ మీదుగా నూజివీడు 216 హెచ్ రహదారి 69 కి.మీ వరకు మరో ఫ్లైఓవర్ నిర్మాణం, జీలుగుమిల్లి నుంచి కొవ్వూరు వయా కన్నాపురం వరకు ప్రతిపాదిత జాతీయ రహదారి 365 బీబీ ప్రాజెక్ట్ హైవే అలైన్‌మెంట్‌ను కన్నాపురం ఆనుకుని బైపాస్ రోడ్డుగా మార్చారని, కాబట్టి పాత అలైన్‌మెంట్‌ను పునఃపరిశీలించాలని, కైకలూరు నియోజకవర్గంలోని వడ్లమన్నాడు- పెదలంక వయా గురువాయుపాలెం, సంతోషపురం, భాస్కరావుపేట, పెదలంక ఎస్.హెచ్-304, ఎస్.హెచ్-231 పరిధిలోని వదలి- తాడినాడ, భీమవరం- గుడివాడ, కైకలూరు- కలిదిండి రహదారుల విస్తరణ, అభివృద్ధికి సిఆర్ఐఎఫ్ పథకం కింద రూ.289.00 కోట్లు మంజూరు, నూజివీడు, చింతలపూడి, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో శిధిలావస్థకు చేరి దెబ్బతిన్న సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్‌గా 7 మీటర్లు మేర అభివృద్ధి, రవికంపాడు, చింతలపూడి, దిగవల్లి- వలసపల్లి రహదారుల విస్తరణకు సిఆర్ఐఎఫ్ నిధులు రూ.101 కోట్లు మంజూరు, ఎన్ హెచ్ 216ఎ, 365బీజీ, ఎన్ హెచ్ 16పై లింగగూడెం, కమలాపురం, రాఘవాపురంలో పామాయిల్ రైతులు పండించిన పంట ఉత్పత్తులు తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రోడ్డు నిర్మాణం, ఖమ్మం నుండి దేవరాపల్లి ఎన్.హెచ్ 365 బీజీ గ్రీన్‌ఫీల్డ్ హైవే అభివృద్ధి నేపథ్యంలో కనెక్టివిటీ రోడ్డు నిర్మాణం, ఏలూరు జిల్లా పరిధిలోని ఖమ్మం-దేవరపల్లి 365 బిజి నేషనల్ హైవే గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ వెంబడి సర్వీస్ రోడ్ల నిర్మాణం, ఖమ్మం-దేవరపల్లి ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో ఉన్న 4-లేన్ యాక్సెస్-నియంత్రిత హైవే మరియు చింతలపూడి మండలం గురుబట్లగూడెం నుంచి రేచర్ల-గురవాయిగూడెం వరకు సర్వీస్ రోడ్ల నిర్మాణం,



దెందులూరు మండలం సీతంపేట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, గుండుగొలను నుండి కొవ్వూరు రోడ్డు వరకు ఎన్.హెచ్-16లో సీతంపేట జంక్షన్ వద్ద 4 మీటర్ల ఎత్తు బాక్స్ కల్వర్ట్ లేదా పీయుపీ, సీయుపీ నిర్మాణం, గుండుగొలను దేవరపల్లి-కొవ్వూరు జంక్షన్లో ఓవర్‌బ్రిడ్జి మధ్య సర్వీస్ రోడ్డు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి గుండుగొలను వరకు నిర్మించిన సర్వీస్ రోడ్ల వెంబడి లైటింగ్‌ను మెరుగుపరచడం, ఉంగుటూరు నియోజకవర్గంలోని గుండుగొలను, భీమడోలు, కూరెళ్లగూడెం, పూళ్ల, కైకరం, చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు రెండు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్, సబ్ వేల నిర్మాణం, ఏడు బ్లైండ్ స్పాట్ ప్రాంతాల్లో సర్వీసు రోడ్డుతో కలిగిన ఫ్లై ఓవర్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అదనపు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. అదనపు కార్యదర్శి వినయ్ కుమార్ సానుకూలంగా స్పందించిన అభివృద్ధి పనులకు నిధుల మంజూరు, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఐకేపీ వివోఏలకు వేతనం రూ 20 000/- లు ఇవ్వాలి.-అక్రమ అరెస్టులను ఖండించండి

**- వివేకానంద సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 26,( నిజం న్యూస్) ఐకెపి వివో ఏ లకు వేతనం రూ 20,000/- లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మంగళవారం జరిగిన చలో హైదరాబాద్ సందర్భంగా వివో ఏల అక్రమంగా అరెస్టు చేయడానికి నిరసనగా బుధవారం స్థానిక వివేకానంద సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని అంటున్నారని కానీ మహిళలైనా ఐకెపి వివో ఏ లను అర్ధరాత్రి పూట అరెస్టు చేయడమేనా ప్రజా పాలన అంటే అని ప్రశ్నించారు. వివో ఏ ల పైన ప్రభుత్వం నిర్బంధాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సర్ఫ్ కార్యాలయం వద్ద ప్రభుత్వము, పోలీసుల నిర్బంధ చర్యల వలన అనేకమందికి గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలని చూడకుండా ఈడ్చికేల్లి పోలీసు వ్యాన్లలో



పడేసారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఐకెపి వివో ఏ లకు న్యాయం చేస్తామని చెప్పిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఐకెపి వివో ఏ లకు వేతనం రూ 20,000/- లు ఇస్తూ నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ హోదాలో ఐకెపి వివో ఏ లకు కనీస వేతనాలు అమలు చేస్తానని హామీ ఇచ్చారని కానీ నేటికీ అది అమలుకు నోచుకోలేదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న ఇంతవరకు సమస్యలను పరిష్కరించలేదని తెలిపారు. వీరికి ఉద్యోగ భద్రత కల్పించి, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 20000 నెలకు ఇవ్వాలని ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగానే ప్రభుత్వం నిర్ణయం చేసి జీవోలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఐకెపి వివో లకు లాప్టాప్, ట్యాబ్లు ఇవ్వాలని కోరారు. వీరి డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ కార్యక్రమ నిర్వహిస్తున్న సందర్భంగా అనేక మండలాలు మహిళలను చూడకుండా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించారని ఇలాంటి విధానాలను ప్రభుత్వం మానుకోవాలని ఉద్యోగుల డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని ఈ మూ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట్ల నాగన్న, మచ్చా వెంకన్న, రజాక్, ఐకెపి వివో ఏ జిల్లా కార్యదర్శి చింతా మౌనిక, జిల్లా ఉపాధ్యక్షులు వెలిశాల సుధాకర్,అరుణ, శోభ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల లో రక్తదాన శిబిరం

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు.**



ఏటూరునాగారం(ములుగు) మార్చి26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల లో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. జిల్లా లోని యువత, ఉద్యోగస్తులు, పాత్రికేయులు రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గౌరవ రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిలుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు పేర్కొన్నారు.

## మహబూబాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ప్రశంసలు,ఫ్లాస్కులను పంపిణీ



**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 26,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్, ఐపీఎస్, ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి ఫ్లాస్కులను పంపిణీ చేసి, వారి అంకితభావాన్ని ప్రశంసించారు. ప్రత్యేకముగా శాలువాతో సన్మానించారు. అండర్ బ్రిడ్జిమూసివేయబడిన సమయంలో రైల్వే గేట్ సమీపంలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా పర్యవేక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలందించిన పోలీసు సిబ్బంది అద్భుతమైన విధి నిర్వహణను ప్రదర్శించారు. వారి సేవలను గుర్తించి, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్, వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందిస్తున్నారు. వారి సేవలు అభినందనీయమైనవి" ఈ ఎండాకాలం లో సూర్యుడి తాపాన్ని ఎదురుకుంటూ విధులు నిర్వహించడం చాలా కష్టం అని అన్నారు. నీరు ఎక్కువగా తాగుతూ వీలైనంత వరకు నీడలో ఉంటూ సందర్బనికి తగ్గట్టు విధులు నిర్వహించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, ఎస్.బి సీఐ చంద్రమౌళి,టౌన్ సీఐ దేవేందర్, ఆర్.ఐలు అనిల్, నాగేశ్వర్రావు, పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమాన్ నందు చిలువేరు చక్రపాణి ఇంటి వద్ద డ్రైనేజీ పనులను త్వరగా చేపట్టాలి

**- 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 26(నిజం చెపుతాం న్యూస్ )నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమాన్ నందు చిలువేరు చక్రపాణి ఇంటి వద్ద డ్రైనేజీ నిర్మాణానికై కాలువ తీసి సుమారు 2 నెలలు కావస్తున్నది.కానీ నేటికీ డ్రైనేజ్ నిర్మించలేదు..ప్రజలు రాకపోకలకు, వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది..పలుమార్లు యాక్సిడెంట్లు కూడా జరిగినాయి.. కావున ప్రజలు కాల్వ ఎందుకు తీసినారు.. తీసినవారు నిర్మాణం చేయాలి గాని ప్రజలను ఇబ్బందికి గురి చేసి ప్రాణాలతో చెలగాటం కాదు అని మున్సిపాలి అధికారులను ప్రశ్నించడం జరుగుతుంది. ప్రజల ఇబ్బందిని గుర్తించి అట్టి కాలువ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి..రోడ్డుపై ఏర్పడిన గుంతలో డస్ట్ ఏదైనా పొయించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని వేడుకుంటున్నాము.అదేవిధంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమాన్ మల్లంపల్లి మెయిన్ రోడ్డు నందు వాటర్ పైప్ లైన్ లీకేజ్ అయ్యి దాదాపు చాలా కుటుంబాలకు సరిపడే నీళు వృధాగా పోతున్నాయి. ఎండా కాలం రిత్యా నీటి కోసం ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నరు..కావున వేసవి కాలం దృష్ట్యా మున్సిపల్ అధికారులు మంచి నీరు వృథా కాకుండా మరమ్మతులు చేసి ప్రజలకు నటి కొరుత లేకుండా చూడాలని తెలియచేయడం జరుగుతుంది..1వ వార్డు లో మిషన్ భగీరథ పైపులైన్ అన్ని వార్డుల కంటే ముందే వేయడం జరిగినది..కానీ అట్టి పైపులును ఇళ్లల్లోకి కనెక్షన్స్ ఇవ్వకుండా బయటకే వదిలేయడం జరిగింది.. సిసి రోడ్ల పైకి వచ్చిన పైపుల మీద నుండి పలు వాహనాలు వెళ్లి పైపులన్నీ పగిలిపోయినాయి..కావున పగిలిపోయిన పైపులను గుర్తించి ఇప్పటికైనా కొత్త పైపులు అమర్చి %ఢ% ఎక్కడెక్కడ అయితే 1వ వార్డులో పైపులు లీకేజెస్ ఉన్నాయో తొందరగా మరుమతులు చేసి..మిషన్ భగీరథ వాటర్ అందించాలని 1వ వార్డు ప్రజల తరపున వేడుకుంటున్నాను.



## నూతన పంచాంగాన్ని ఆవిష్కరించిన రావుల

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 26 (నిజం చెపుతాం)పంచాంగ సిద్ధాంతకర్త మనోహర శర్మకి రావుల సన్మానం.ఉగాది పండుగ సందర్భంగా తెలుగు సంవత్సరాది నూతన శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని మాజీ ఎం.పి రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు.పంచాంగ కర్త శ్రీ ఓరుగంటి.మనోహర్ శర్మ,వారి కుమారుడు నాగారాజు శర్మ గార్లను రావుల చంద్రశేఖర్ రెడ్డి సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఓరుగంటి.మనోహర్ శర్మ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారని కొనియాడారు.ఇటీవల అయ్యప్పస్వామి నూతన అధ్యక్షునిగా ముత్తుకృష్ణ గురుస్వామి ని రావుల చంద్రశేఖరరెడ్డి సన్మానించి అభినందనలు



తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల.అశోక్, ఉంగ్లం.తిరుమల్,బండారు.కృష్ణ,బీచుపల్లియాదవ్,ప్రేమ్ నాథ్‌రెడ్డి,దిమల్ల.రమేష్,ఎం.డి.గౌస్,డాక్టర్.డ్యానియాల్,ముద్దుసర్,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్

## విద్యార్థుల కోసం మేము సైతం అంటున్న 108 సిబ్బంది

కొత్తగూడ మండల రిపోర్టర్ మార్చి 26(నిజం చెపుతాం న్యూస్ )పదో తరగతి పరీక్షలు కావడం తో విద్యార్థులు ఒత్తిడికి తోడు మానసిక ఆందోళనకు గురయ్యే ఆస్కారం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఒక భరోసా కల్పించేందుకు అధికారులు 108 వాహనాన్ని మండల కేంద్రం లో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల మరియు హై స్కూల్ పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేయగా విద్యార్థులు అస్వస్థ కు గురి అయితే తక్షణమే వైద్య సహాయం అందించెందుకు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రవి,రాంబాబు పైలట్ వెంకటేశ్వర్లు,నగేష్ తదితర అంబులెన్సు సిబ్బంది, వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ శ్రవణ్,రాము,ఏ ఎన్ ఎం తో పాటు ఆశ కార్యకర్త లు సేవలు అందిస్తున్నారు.



## జంగవానిగూడెంలో జరిగే సమ్మక్క సారక్క పండుగ ఉత్సవాలనులి విజయవంతం చేయాలి




**- సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ**

కొత్తగూడ మండల రిపోర్టర్ మార్చి 26(నిజం చెపుతాం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం జంగవాని గూడెం ( రాంపూర్ ) లో పకృతి వన దేవతలు శ్రీ సమ్మక్క సారక్క పండుగ ఉత్సవాలు తేదీ 26 నుండి తేదీ 28 వరకు నిర్వహించబడును అని ఇట్టి జాతర ఆదివాసుల సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించబడును అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ప్రజలు అడగగానే ప్రత్యేక నూతన ఆలయం నిర్మించారు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ మరియు గ్రామస్తులు తెలిపారు ఇట్టి జాతర ఉత్సవాలలో పాల్గొనాలని ప్రత్యేక ఆహ్వాన పత్రికను శ్రీమతి కుంజ కుసుమాంజలి సూర్య దంపతులకు అందచేశారు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు.ఈ కార్యక్రమంలో ఈసం స్వామి మాజీ సర్పంచ్. కంచర్ల శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్.ఇరుప సారంగపాణి గ్రామ కమిటీ అధ్యక్షులు.దారం భూపాల్ గొంది రాజు చారి మరియు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు శారీరక, మానసికంగా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 26 (నిజం చెపుతాం)క్రికెట్,సెటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ.బుధవారం రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం క్రీడ మైదానంలో మెడికల్ విద్యార్థులకు నిర్వహించిన వార్షిక క్రీడలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పాల్గొని టాస్ వేసి క్రికెట్ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ముందుగా క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహకులను ఎస్పీ అభినందించారు. క్రీడలు ఆడే స్ఫూర్తి చాలా గొప్పదని ప్రతి ఒక్కరు క్రీడలను ఆడుతూ మనసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఇలాంటి క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, మీరు ఈ క్రీడల



ద్వారా మీ శారీరక దేహ దారుఢ్యం మెరుగుపడుతుండటంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్, కిరణ్మయి, వైద్య కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మున్సిపల్ చైర్మన్ ను పరామర్శించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 26 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పట్టణ కేంద్రంలో రావుల చంద్రశేఖరరెడ్డి మాజీ ఎం.పి విస్తృతంగా పర్యటించారు.ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స తీసుకోని విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి.లక్ష్మయ్య ని వారి స్వగృహంలో కలుసుకొని రావుల చంద్రశేఖరరెడ్డి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ముస్లిం పెద్దలుసయ్యద్.అత్తావుల్లా,బాబర్(హరుణ్ రషీద్) గార్ల ఇంటికి వెళ్లి వారిని సన్మానించి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.రావుల చంద్రశేఖర్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్,బండారు.కృష్ణ, ఉంగ్లాం తిరుమల్,ప్రేమ్ నాథ్‌రెడ్డి,బీచూపల్లియాదవ్,డాక్టర్.డ్యానియాల్,నందిమల్ల.రమేష్,ఎం.డి.గౌస్,వహీద్, చిట్యాల రాము,నందిమల్ల.అశోక్జిల్లా మీడియా కన్వీనర్

## కాంగ్రెస్ అసమర్థత పాలనలో నీళ్లు అందక ఎండిపోయిన పంట పొలాలు



### - కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అయిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 26 (నిజం చెపుతాం)కాంగ్రెస్ ని నమ్మి ఒక్కసారి ఓటేసినందుకు రైతుల గొంతు కోసిన్రు.కాంగ్రెస్ అసమర్థ పాలనలో నీళ్లందక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రైతు బంధు, బోనస్ ఇవ్వకుండా మోసం చేసింది కాంగ్రెస్. ఇప్పుడు నీళ్లున్నా ఇవ్వకపోవడంతో కండ్ల ముందే పచ్చని పంటలు ఎండిపోతున్నాయంటూ తమ గోడు వెళ్లబోసుకున్న రైతులు జోగులాంబ గద్వాల జిల్లాలోని నెట్టంపాడు ప్రాజెక్టు పరిధిలోని కేటీ దొడ్డి మండలంలోని వెంకటాపురం, కొండాపురం, ఉమ్మిత్యాల, గువ్వలదిన్నె గ్రామాలలోని నీళ్లు అందక ఎండిన పంట పొలాలను పరిశీలించారు.ఈ కాంగ్రెస్ రాజ్యంలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ మాజీ మంత్రి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో మొరపెట్టుకున్న రైతులు.ఈ కార్యక్రమం లో జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కురువ పల్లయ్య, నాగర్ దొడ్డి వెంకట్రాములు, బాసు హనుమంతు నాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి, మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు నిబద్ధతతో విధులను నిర్వహించాలి...





### - ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి
### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 26 (నిజం చెపుతాం) పట్టణాలలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి.జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను, మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలి.జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.శాంతి భద్రతలను పరిరక్షణ ప్రతి ఒక్క పోలీసు ప్రధాన లక్ష్యంగా పట్టణంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని జిల్లాఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకంగా ఉంటూ సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మాదకద్రవేయులు పూర్తిగా రూపుమాపాలని వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పనిసరి అని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధులలో ఉన్నప్పుడు యూనిఫామ్ ని ధరించి ఉండాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. డయల్ 100 ను విరివిగా వినియోగించుకుంటూ ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది అందరు తమ తమ పోలీస్టేషన్ల పరిధిలో ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా సిబ్బంది అందరికీ అన్ని విధులకు పూర్తి పరిజ్ఞానాన్ని కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటను ప్రజలకు వివరించి ప్రతి గ్రామంలో ప్రజలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చైతన్యపరచాలన్నారు. ఎస్సైలు, సీఐలు,తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు ఉన్న సమస్యలపై, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, మూఢనమ్మకాలు, డయల్ హండ్రెడ్ పై అవగాహన కల్పించి చైతన్యపరచాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులను ప్రతిరోజు సమీక్షిస్తూ నేరస్థులకు కఠినమైన శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూడాలన్నారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికడుతూ ఉండాలన్నారు. ఇసుక అక్రమ రవాణ, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు. వ్యభిచారం, గంజాయి, మటక, పేకాట ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చూడాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్ట్ విధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు,డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు, వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది , తదితరులు ఉన్నారు.

## భారాస కార్యకర్తల కుటుంబాలను పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది



భద్రాచలం మార్చే 26 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:2022 జూన్ 17న ప్ర వ మా ద వ శా త్తు మరణించిన భద్రాచలం పట్టణం శాంతినగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సభ్యుడు తొండవరపు అర్జున్ మృతి చెందిన విషయాన్నీ తెలంగాణ భవన్ బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం కు తెలియజేయగా సభ్యుడిగా ఉండి మృతి చెందిన తొండవరపు అర్జున్ కుటుంబానికి వారి తండ్రి తొండవరపు జాను కి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అందిన రెండు లక్షల రూపాయలు చెక్కును బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆ కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నీ నమ్ముకున్న కార్యకర్తలకు వారి కుటుంబానికి ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చినా పార్టీ కష్ట కాలంలో అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తొండవరపు జాను ఈ చెక్కు రావడానికి కృషి చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కు ధన్యవాదాలు తెలియజేశారుఈ చెక్కు అందజేసిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్,మండల నాయకులు రామకృష్ణ,బీసీ సెల్ గౌరవఅధ్యక్షులు గోసుల వెంకట శ్రీనివాస్, రేగుల నరసింహారావు తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నిరంజన్ రెడ్డి,రావుల..





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 26 (నిజం చెపుతాం)మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు.హిందూ ముస్లిం సోదరులు ఉగాది,రంజాన్ పండుగలు సోదరభావంతో జరుపుకోవాలి.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు. రంజాన్ పండుగ సందర్భంగా మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని అన్ని మజీదులలో తిరిగి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.ఇట్టి ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జామ మజీద్ నందు ముస్లిం పెద్దలతో మరియు రావులతో కలసి ప్రార్థనలు చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అదేవిధంగా రాబోవు ఉగాది, రంజాన్ పండుగలు హిందూ ముస్లిం సోదరులు ఐక్య మత్యంతో ప్రశాంతంగా పండుగలు సోదరభావంతో జరుపుకోవాలి అని అన్నారు.అనంతరం ఇద్దరు నేతలు కలసి హనుమాన్ టేకిడ్ నందు చిరు వ్యాపారి దగ్గర బజ్జీలు,పునుగులు కొనుగోలు చేసి నాయకులకు, కార్యకర్తలకు,ప్రజలకు పంచి కనువిందు చేశారు.ఆహ్లాదకర వాతావరణం ఇఫ్తార్ విందు ముగించారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,గంధం. పరంజ్యోతి,సర్దార్ ఖాన్,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్,తాజా మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ నాగన్న యాదవ్,లక్ష్మినారాయణ, ఉంగ్లం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఫజల్,స్టార్.రహీమ్,సయ్యద్.జమీల్,నందిమల్ల.రమేష్,ఎం. డి.గౌస్, ఆరీఫ్,పాషా, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.నందిమల్ల.అశోక్జిల్లా మీడియా కన్వీనర్

## రాష్ట్ర స్థాయిలో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో జిల్లాస్థాయి ఎంపిక పోటీలు



### - జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి

భద్రాచలం మార్చి 26 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాదులోని రామంతపూర్ లో ఏప్రిల్ నెల 18 19 తేదీలలో జరగబోయే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మరియు మే నెలలో జరగబోయే ఎక్విప్పేడ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు, జిల్లాస్థాయి టీం కొరకు ఎంపిక పోటీలను భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్లో ఏప్రిల్ 1వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ మాస్టర్స్ అన్ని విభాగాలలో క్లాసిక్ మరియు ఎక్విప్పేడ్ ఎంపిక పోటీలను నిర్వహించడం జరుగుతుంది. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు మీ యొక్క ఏజ్ ప్రూఫ్ కొరకు ఒరిజినల్ ఆధార్ కార్డును తీసుకొని రాగలరు ఈ యొక్క క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, ( భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ ) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ( జీవన్ హాస్పిటల్, భద్రాచలం) కోశాధికారి మహంతి వెంకటకృష్ణ జి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్ ) జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభ నాయక్ ( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ) తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో వరల్డ్ కన్స్యూమర్ వారోత్సవాలు

### - ముఖ్య అతిథిగా జడ్జి లతా కుమారి
### - డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ డి. గోపాల్ నారాయణ





హైద్రాబాద్ మార్చి26 (నిజం చెపుతాం)రంగారెడ్డి జిల్లా కోర్ట్ ఆవరణలో న్యాయ సేవాసమితి ఆధ్వర్యంలో వరల్డ్ కన్స్యూమర్ వారోత్సవాన్ని నిర్వహించారు. ప్రెసిడెంట్ లతా కుమారి, శ్రీదేవి, లిమన్ బాబు మరియు మెంబర్లు న్యాయ శాసనం జడ్జీ మేడం శ్రీదేవీ పాల్గొన్నారు. క్యాట్కో మాజీ ప్రెసిడెంట్ వి.గౌరీ శంకర్ రావు, క్యాట్కో ప్రెసిడెంట్ శంకర్ లాల్ చౌరశ్యా,

పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ డి.గోపాల్ నారాయణ మాట్లాడుతూ కన్స్యూమర్ కమిషన్ అంటే ఒక పెద్దల సభగా ప్రతి కన్స్యూమర్ నష్టం జరిగినప్పుడు కమిషన్ లో నష్టపరియాలు పొందాలని దీనికి హెల్ప్ గా కన్స్యూమర్ యాక్టివిస్ట్ లు అందరూ సహకారం అందిస్తారని, గోపాల్ నారాయణ కేసులను విజయలను తెలియజేశారు.ట్రావెల్స్ లో నష్టపోయిన టీటీడీ ఉద్యోగస్తులకి కి జడ్జిమెంట్ ద్వారా సుమారు లక్ష రూపాయల రంగారెడ్డి డిస్టిక్ కమిషన్ జడ్జ్మెంట్ రావడం జరిగింది.మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ కమిషన్లో ఇన్సూరెన్స్ కంపెనీ నష్టపరిహారం ₹65000/ జడ్జిమెంట్ ఇప్పించడం జరిగిందని ఎలక్ట్రికల్ వోల బైక్ కంపెనీవాడు లక్ష రూపాయలు అడ్వాన్ తీసుకొని శంషాబాద్ షోరూంలో మేనేజర్ ఎగనామని పెట్టడం జరిగింది. ఆ కేసు కూడా కమీషన్ లొ ఫైల్ చేసిషో రూమ్ యజమాని ద్వారా నష్టపరిహారం జడ్జిమెంట్ ఇప్పించదం జరిగిందని. ఇలాగే అనేక రకాలైనటువంటి వినియోగదారులు చైతన్యవంతులై ప్రశ్నించే తత్వం నేర్చుకున్నప్పుడు నష్టపరిహారం పొందడానికి ఆస్కారం ఉంటుందని, సేవాసమితి లో మాట్లాడం జరిగింది.

## ప్రమాదానికి కారణమైన వారిని జైలుకు పంపించాలి

భద్రాచలం 26 (నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా చట్ట ఉల్లంఘన జరిపి వందలాది అక్రమ బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారని అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లనే ఇంత ఘోర ప్రమాదం జరిగిందని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీపతి శ్రీనివాస్ అనే వ్యక్తి భక్తి ముసుగులో ఎటువంటి అనుమతులు లేకుండా 35 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇంటిపై 6 అంతస్తుల అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని తక్షణమే నిర్మాణాన్ని నిలుపుదల చేసి కూల్చివేయాలని ఎంతమంది అధికారులకు ఫిర్యాదు చేసిన ఉపయోగం లేకుండా పోయిందన్నారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య వివరించగా గ్రామపంచాయతీ కార్యదర్శి పిలిపించి తక్షణమే అక్రమంగా నిర్మించిన అంతస్తులను కూల్చివేయాలని ఆదేశించిన గ్రామపంచాయతీ అధికారి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి అధికారుల సూచనలను లెక్క చేయకపోవడం వల్లనే ఈరోజు ఇంతమంది చావుకు కారణమయ్యారని ఆయన అన్నారు. 9 అంగుళాల పిల్లర్ పై 6 అంతస్తులు ఎలా నిలబడతాయని అధికారులను ప్రశ్నించిన పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఐటీడీఏ పీవో, జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించమని వినదులు ఇచ్చిన పరిష్కారం జరగక ప్రాణాలు పోవడం జరిగిందన్నారు. దీనిపై గతంలోనే తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలు పోయేందుకు కారణమైన పంచాయతీ అధికారులపై కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై






ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకొని ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్యే సార్ ఓ లుక్కేయండి

## 1) తక్షణమే రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలి:కె వెంకట్రావు ఆటో డ్రైవర్, గాంధీ నగరం...

14 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు ప్రస్తుతం పూర్తిగా ధ్వంసం అయింది. రోడ్డుగుంతల మయం కావడంతో ప్రజలు నిత్యం ప్రమాదాలు గురవుతున్నారు.అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఉపయోగం లేకుండా పోయింది.చీకటి పడితే ఈ రోడ్డుపై ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా ఉంది.పాలకులు స్పందించి తక్షణమే రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలి



## 2)నూతన రోడ్డును నిర్మించాలి: వెంకట్ రెడ్డి,

రైతు తేగడ గ్రామం రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.రైతులు స్కూలు పిల్లలు కాలేజీ పిల్లలు వివిధ పనుల నిమిత్తం వచ్చే బాటసారి ప్రమాదాలకు గురవుతున్నారు.రోడ్డు మొత్తం గుంతల మయం కావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నాం.వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈ రోడ్డు వాగును తలపిస్తుంది.ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి రోడ్డు నిర్మించాలి



## 3)రోడ్డుపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది:సంతపురి సతీష్,గొమ్ముగూడెం గ్రామం..

రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకంగా ఉ ందని,పాఠశాలకు వెళ్లే పిల్లలు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు భయపడుతూ ప్రయాణం చేయవలసిన పరిస్థితులు దాపురించాయని



పాలకులు మారినప్పటికీ తమ సమస్యను పట్టించుకునే వారు లేరని నాటి కాంగ్రెస్ నాయకులు రోడ్డు నిర్మాణం చేపట్టి 14 సంవత్సరాల అయిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ రోడ్డుకు మోక్షం లభించలేదని ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి రోడ్డు నిర్మించాలి..

**- అధ్వానంగా మారిన ప్రధాన రహదారి..**
**- ఈ రోడ్డుకి మోక్షం ఎప్పుడో..!**
**- పట్టించుకోని పాలకులు..అధికారులు.**

చర్ల మార్చి 26 (నిజం చెపుతాం)ఎమ్మెల్యే సార్ లుక్కెయ్యండి అంటూ వేడుకుంటున్నారు తేగడ,గొమ్ముగూడెం పంచాయతీ ప్రజలు..ప్రభుత్వాలు మారుతున్న తమ పరిస్థితి మాత్రం పట్టించుకునే నాథుడు లేదని వాపోతున్నారు.. దాదాపు 14 ఏళ్ల క్రితం నిర్మించిన త్యాగడ గొమ్ముగూడెం గ్రామాల ప్రధాన రహదారి నేడు అధ్వానంగా మారిందని గుంతల మయంగా మారి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయని వాపోతున్నారు...అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కుంజా సత్యవతి సహకారంతో ప్రధానమంత్రి సడక్ యోజన పథకం నిధుల తేగడ నుండి మేడివాయి,మేడివాయ కాలనీ మీదుగా గొమ్ముగూడెం గాంధీ నగరం వరకు సుమారు 2.4కి. మీటర్ల సీసీ,బిటి రోడ్డు నిర్మాణం కోటి రూపాయలతో నిర్మించారు. నిర్మాణం చేపట్టి 14 ఏళ్లు గడిచినా ఇప్పటివరకు అధికారులు ఇటువైపు తిరిగి చూడలేదు. వర్షాకాలం వస్తే ఇక్కడ ప్రజలు పడుతున్న బాధలు అంతింత కావు. రైతు వారి గ్రామాలు కావడంతో నిత్యం కూలీలను తరలించే వాహనాలు. విద్యాసంస్థ బస్సులు. లారీలు. వర్షాకాలం దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగడం వలన రోడ్డు పూర్తిగా పాడైపోయింది. బీటీ రోడ్డు గ్రావెల్ రోడ్డు గా మారింది. పగలే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు రాత్రి వేళలో ఆ రోడ్డుపై వెళ్లాలంటే ప్రాణం మీదికి వస్తుందంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు వస్తే తప్ప ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు గ్రామాలను సందర్శిస్తారు. ఓట్ల కోసం ప్రజలకు మోస పూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేడంతప్ప చేసిందేమీ లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు పదేండ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం గుంతలు కూడా పూడ్చని పరిస్థితి నెలకొందని ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఎమ్మెల్యే సార్ మీరైనా కరుణించి రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలని మూడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు....

# ఉగాది ప్రతిభ పురస్కారం అందుకున్న గర్నేపల్లి సాయి రిషిత...



**- భద్రాద్రి సంస్కృతిక వారధి తరపున చిన్నారి సాయి రిషిత కు దక్కిన ఫలితం**

భద్రాచలం మార్చి 26 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కు చెందిన చిన్నారి గర్నేపల్లి సాయి రిషిత కు అతి చిన్న వయస్సు లోనే (ఆరవ సంవత్సర లోనే ) భద్రాద్రి సాంస్కృతిక వారధి తరుపున చిన్నారి కీ ఉగాది ప్రతిభ పురస్కారం అవార్డు ను ప్రముఖ నాట్య చార్యులు చల్లా కొండల రావు చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. చిన్నతనం నుంచే అనేక ప్రదర్శనలు ఇచ్చిన సాయి రిషిత కు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తల్లి తండ్రులు గర్నేపల్లి విజయ్ కుమార్ అనిత తెలిపారు.

# కూలిన భవనం శిథిలాల కింద ఉన్నవారిని వెలికి తీయడానికి సత్వరం చర్యలు చేపట్టాలి..





**- భవనం కూలడానికి కారణాలపై విచారణ చేపట్టాలి..**
**- సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్**

భద్రాచలం మార్చి 26 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణం బోనాల వారి వీధిలో నిర్మాణంలో ఉన్న ఐదు అంతస్తుల భవనం కుప్పకూలిపోవడం జరిగింది. ఆ సమయంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఆరుగురు కూలీలు పనిచేస్తున్నట్లుగా తెలిసింది. భవన యజమాని శ్రీపతి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. భవనం కూలిన ప్రాంతాన్ని సందర్శించిన సిపిఎం నాయకులు నాయకులు మాట్లాడుతూ తక్షణమే కూలిన భవనం శిథిలాలను తొలగించి శిథిలాల క్రింద ఉన్న కూలీలను రక్షించాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా నిర్మాణంలో ఉన్న ఈ భవనం నిర్మాణం కోలడానికి గల కారణాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యుల పైన తగిన చర్యలు తీసుకోవాలని . సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శారదబాబు పట్టణ కమిటీ సభ్యులు ఎస్.డి ఫిరోజ్ డిమాండ్ చేశారు.

# అంబరాన్నంటిన సఖీ జాతీయ మహిళా మండలి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

భద్రాచలం మార్చి 26 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది సఖి నేషనల్ ఉమెన్స్ కౌన్సిల్ దేశవ్యాప్తంగా విస్తరించడం చాలా సంతోషంగా ఆనందంగా ఉన్నదని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు స్త్రీ లేనిదే గమనం లేదు, స్త్రీ లేనిదే సృష్టి లేదు, స్త్రీ లేనిదే మానవ మనుబడలేదు, సృష్టికి ఆధారం స్త్రీ అని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు వివిధ జిల్లాల నుండి, రాష్ట్రాల నుండి ప్రముఖ మహిళలు తరలిరావడం జరిగినదిసఖి జాతీయ మహిళా మండలి అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి అత్యధిక సంఖ్యలో, ఊహించని సంఖ్యలో మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడం చాలా గర్వకారణంగా, సంతోషంగా ఉన్నదని అని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.సఖి జాతీయ మహిళా మండలి భారతదేశం మొత్తం విస్తరించుకుపోతున్నదని, జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించే విధంగా ఖండాంతరాలకు కూడా అనగా అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ లో ఉన్న తెలుగు వారు కూడా సఖీ జాతీయ మహిళా మండలి నీ ఆదరిస్తున్నారని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.సఖి జాతీయ మహిళా మండలి లో కష్టపడ్డ వారికి అవార్డులను ప్రధానం చేయడం జరిగింది1 సఖి ఐకాన్ అవార్డ్స్2. సఖి స్పెషల్ జ్యూరీ అవార్డ్స్3 సఖినేషనల్ అవార్డ్స్4. సఖి జాతీయ ఉత్తమ సేవా అవార్డు సర్టిఫికెట్స్5.శాలువాలతోఅంతర్జాతీయ మహిళా దినోత్సవానికి వచ్చిన ప్రతి సోదరీమణుని వారు చేసిన సేవా కార్యక్రమాలను బట్టి వారిని ఘనంగా సత్కరించడం జరిగినది.సఖి జాతీయా మహిళా మండలి సేవే మార్గం-సేవే లక్ష్యంతో,-సేవే పరమావధితో కొనసాగుతుందని ఇప్పటివరకు 1380 కుటుంబాలకు సఖీ జాతీయ మహిళా మండలి తరఫున



సేవా కార్యక్రమాలు చేశామని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# వారపు సంత వేలం పాటలు ఖరార్..



చర్ల మార్చి 26 (నిజం న్యూస్) పంచాయతీ కార్యాలయం ఆవరణలోని సొంత పాకల్లో బుధవారం వారపు సంత వేలంపాటలు నిర్వహించారు వేలంపాటలకు మండల అభివృద్ధి శాఖ అధికారి ఎంపీడీవో ఈదయ్య.. ఎంపీఓ. వలీ హాజరత్ ఖ్యఅతిథి లుగా హాజరయ్యారు. పశువుల సంత వేలంపాట సత్యనారాయణపురం చెందిన తాటి నాగమణి 30 లక్షల 50 వేలకు దక్కించుకోగా. జంతువద ఆలం నాగేశ్వరావు రూ60 వేలకు దక్కించుకున్నారు. పంచాయతీ కాంప్లెక్స్ 1.2. 4100.5. రూమ్ 4.600.6.4100.7.4100.8.4100.97100.10.4200.12.4100. పాటలు కానివి3.4.11.13.14.15.16.17. వేలంపాటలకు పాఠశదారులు ముందుకు రాలేదు. ఆర్సీలు పాట వాయిదా పడి నట్లు పంచాయతీ కార్యదర్శి తోకల సురేష్ తెలిపారు. ఈ వేలం పాటలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# పట్టుబట్టి ఏడుగురు స్పెషలిస్టులను మణుగూరు ప్రభుత్వ దావకానకు తీసుకువచ్చిన దమ్మున్న ఎమ్మెల్యే పాయం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిరనాకి నవీన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు మండలంబీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ ఏజెన్సీలో అత్యున్నత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్యపై ప్రత్యేక దృష్టి పెట్టిన... తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషిని అభినందిస్తున్న... నియోజకవర్గ ప్రజలు మణుగూరు మండలంలో గల 100 పడకల ప్రభుత్వ దావాఖానాకు ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులను తీసుకువచ్చి ఏజెన్సీలో మెరుగైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా హాస్పిటల్ మంజూరు చేయించింది కూడా పాయం అని గుర్తు చేసుకోవాల్సిన అవసరం వుంది ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులు తమ వైద్య సేవలను ప్రారంభిడాన్ని అభినందనలు తెలుపుతూ



గత పాలకుల వైపల్య కారణంగా ఏరియా వైద్యాశాల బుజపట్టి శిదిలావస్థకు చేరే సమయం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు ధర్నాలు, నిరసన కార్యక్రమలు, దీక్షలు చేయడం వల్ల పునరావృతం అయి కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలకు వైద్యాసేవలు అందుబాటులోకి రావడం చాలా అభినందనీయం అని తెలిపిన మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



పీరినాకి నవీన్ ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ అధ్యక్షులు శివ సైదులు, నీలకంఠేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు,మండల నాయకులు.. గాండ్ల సురేష్,బల్లెం సురేష్, బర్ల శ్వేతన్,బోజ్జా త్రిమూర్తులు,పల్లపు నాగేశ్వరావు,ఎండి యాకూబ్ ఆలీ, తుపూడి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి,శ్రీరాముల పెదులు, తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో పదవి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మార్తి సాయి మోహన్ యాదవ్

**- ఏజెన్సీ ప్రాంతాల్లో పుట్టి ఇక్కడే ప్రభుత్వ వైద్య సేవలు**
**- డాక్టర్ మార్తి సాయిమోహన్ యాదవ్(ఎండి జనరల్ మెడిసిన్)**
**- సాయిమోహన్ యాదవ్ కి సన్మానం చేసి అభినందించిన**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిరనాకి నవీన్ కాంగ్రెస్ నాయకులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంబీ మణుగూరు వంద పడకల ప్రభుత్వ దావకానాలో ప్రభుత్వ వైద్యులు గా నియమితులై వైద్య సేవలను ప్రారంభించిన మణుగూరు ఆంధ్రప్రభ దినపత్రిక రిపోర్టర్ మార్తి శ్రీనివాస్ యాదవ్ కుమారుడు యువ డాక్టర్ మార్తి సాయిమోహన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందించి %డ% శుభాకాంక్షలు తెలిపిన... మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ అధ్యక్షులు శివ సైదులు, నీలకంఠేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు,మండల నాయకులు.. గాండ్ల సురేష్,బల్లెం సురేష్, బర్ల శ్వేతన్,బోజ్జా త్రిమూర్తులు,పల్లపు నాగేశ్వరావు,ఎండి యాకూబ్ ఆలీ, తుపూడి శ్రీనివాస్, సురేందర్





రెడ్డి,శ్రీరాముల పెదులు, తదితరులు పాల్గొన్నారు...

# నందిగామ అయ్యప్ప స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవం

### - ఈ సృష్టిలో అయ్యప్ప స్వామి దీక్షాశక్తి చాలా గొప్పది ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 26 అన్ని జన్మలలోకి మానవ జన్మ ఉత్తమమైనదనీ, అదేవిధంగా సృష్టిలో అయ్యప్ప స్వామి భక్తుల భక్తి కూడా ఎంతో శక్తివంతమైనదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ శివారులో అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. కేరళ శబరిమల ఆలయ ప్రధాన తాంత్రి బ్రహ్మశ్రీ కంఠారు రాజు వారి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరగడం ఎంతో శుభ సూచకమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి దేవాలయాన్ని కనివిని ఎరుగని రీతిలో నిర్మించడం ఆధ్యాత్మిక వైభవానికి చిహ్నం అని అన్నారు. అయ్యప్ప భక్తులు ఎన్నో కఠిన నియమాలు ఉపవాసాలతో స్వామిని స్మరించి లోక కళ్యాణం కోసం పడే తపన దీక్షలు ఎంతో గొప్ప వని అన్నారు. మానవ జన్మ అత్యుత్తమమైనదని ఈ సృష్టిలోని 84 లక్షల జీవరాశులలో ఏ జీవరాశికి లేనిది మానవునికి మాత్రమే ఉన్నది జ్ఞానం మాత్రమేనని ఆయన అన్నారు. అన్ని జీవరాశులలో ఆత్మ ఒక్కటే ఐనప్పటికి మానవ శరీరానికి మాత్రమే ఆలోచన జ్ఞానం ఉందన్నారు. ఆలోచన వేరు ఆలోచన జ్ఞానం వేరని సృష్టిలో ప్రతి జీవి ఆలోచిస్తుంది కాని వాటి ఆలోచనలకు పరిమితి ఉందని మనో జన్మకు పరిమితి లేదని ఆ ఆలోచన ఆధ్యాత్మికం వైపు నడిపిస్తే సమాజం సుఖశాంతులతో వర్ధిల్లుతుందని అన్నారు. ఈ ప్రపంచంలో అయ్యప్ప స్వామి భక్తుల ఐక్యత శక్తికి ఏది సాటి రాదని అన్నారు. అయ్యప్ప భక్తులు ఐక్యతతో ఇంత పెద్ద దేవాలయాన్ని ఈ ప్రాంతంలో నిర్మించడం అభినందనీయమని భక్తులను అభినందించారు. ఆలయ నిర్మాణానికి భక్తులు విరాళాల రూపంలో ఒక రూపాయి నుండి ఒక కోటి దాకా ఇచ్చినవారు ఉన్నారని అందరికీ పేరుపేరునా తన తరఫున నియోజకవర్గం ప్రజల తరఫున ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు. స్వామి ఆశీర్వచనాలు అదేవిధంగా తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కేంద్రం పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, పెంజర్ల శేఖర్ రెడ్డి, ఉమ్మడి మండలాల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ యాదవ్, హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, నర్సప్ప గూడ కృష్ణ, చంద్రకాంత్, తులసి రామ్, షాద్ నగర్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఏం ఆర్ వై ఫౌండేషన్ చేత జరిగిన చలివెంద్రం సేవా ఉద్ఘాటన




శేరిలింగంపల్లి, మార్చి 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు బుధవారం మసీద్ బండ లోని ఏం ఆర్ వై ఫౌండేషన్ సౌజన్యంతో ... హనుమాన్ టెంపుల్ మసీద్ బండ దగ్గర, గుల్మోహర్ చౌరస్తా రోడ్ మరియు లింగంపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ శేరిలింగంపల్లి 106 డివిజన్.... సేవ ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణికులు, రోడ్డుపక్క కార్మికులు మరియు సామాన్య ప్రజలకు తాజా త్రాగునీరు అందిస్తున్నాము. ఈ సందర్భంగా ఏం ఆర్ వై ఫౌండేషన్ ఫౌండర్ %ఐ% చైర్మన్ మరబోయిన రవి యాదవ్ రిబ్బన్ కట్ చేసి ఈ చలివెంద్రం సేవను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ వేసవి వేడిలో ప్రతి ఒక్కరూ తాజా నీటితో తమ దాహాన్ని తీర్చుకోవాలనేది మా ఫౌండేషన్ లక్ష్యం. ఇదే మా సామాజిక బాధ్యత" అని ఆయన తెలిపారు. మా ఫౌండేషన్ ఒక లక్ష్యం పేదప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉండడమే నా ఫౌండేషన్ యొక్క ప్రధమ లక్ష్యం మా ఏం ఆర్ వై సమస్త ద్వారా ప్రజలకు ఇంకెన్నో మంచి పనులతో మందు కొచ్చి పేదవాడు అని లేకుండా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రంలో కే.ఎన్. రాములు, రవికుమార్, గడ్డం శ్రీనివాస్, కొండగల్ శ్రీనివాస్, స్వామినాథ్, కే. వెంకటాచారి, రామ దేవి, ఆశ మరోజు, స్వరూప, సుజాత, అనిత రట్టి , దివ్య , బుయ్య మలేష్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, గంగాధర్ గౌడ్, సత్యనాధ్ గౌడ్, మున్నా , సురేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, విష్ణువర్ధన్ చర్య, మహేష్, సంపత్ యాదవ్, గడ్డ మహేష్, అనిల్ యాదవ్, మహేష్ యాదవ్, ఎం. సాయి, ప్రవీణ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఎంకటేష్ యాదవ్, మహేష్..... స్థానిక ప్రజలు, సామాజిక సేవకులు మరియు ఫౌండేషన్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేశారు.

## భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా షేక్ అస్లాం..




శేరిలింగంపల్లి, మార్చి 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శ రి లి ం గ ం ప ల్లి నియోజక వర్గం కి చెందిన ప్రముఖ మైనారిటీ నాయకుడు షేక్ అస్లాం భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ చేతుల మీదుగా శేరిలింగంపల్లి పార్టీ ఇంచార్జీ గా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం షేక్ ఇస్లాం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా నియమించినందుకు సోదరులు వనం మహేందర్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి యువత భాగస్వామ్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేస్తాం అని తెలిపారు. అలాగే సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్నా తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు ఎండీ రఫీక్, వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, ఆజం అలీ, అఖిల్, సాజిత్, శ్రీనివాస్, జంగిర్ తదితరులు పాల్గొనీ అస్లాం కి శు భాకాంక్షలు,అభినందనలు తెలిపారు.

## రాజీవ్ యువ వికాసాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

### - రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్..



మాడ్గుల మార్చి 26 (నిజం చెపుతాం): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులైన యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీ వర్గాలకు కార్పొరేషన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 6 వేల కోట్ల సబ్సిడీ రుణాలను 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు అందజేయనున్నట్లు రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ చెప్పారు.అర్హులైన యువత ఏప్రిల్ 5 తారీకు వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్లను కనుమరుగు చేసి యువతకు ఎలాంటి ఉపాధి కల్పించలేదని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలలోనే నిరుద్యోగులకు వేళలో ఉద్యోగాలు,ఉ పాధి అవకాశాలు కల్పించడం హర్షదాయకమని ఆయన అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాజీవ్ యువ వికాసాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ట్రూ హెల్పింగ్ హాండ్స్ సంస్థకు ప్రతిష్ఠాత్మక అవార్డు




శేరిలింగంపల్లి, మార్చి 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సామాజిక సేవా కార్యక్రమాల్లో దూసుకెళ్తున్న ట్రూ హెల్పింగ్ హాండ్స్ కు ప్రతిష్ఠాత్మకమైన అవార్డు దక్కింది. రక్తదానం విద్య, వైద్యం అన్నదానం ధార్మిక రంగాల్లో సంస్థ చేస్తున్న కృషిని గుర్తించిన ఓకే టీవీ తెలుగు రత్న ఉత్తమ సేవా అవార్డును అందించింది. సంస్థ అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు గోగిక రోహిత్, ప్రధాన కార్యదర్శి మేకల కార్తిక యాదవ్, జాయింట్ సెక్రెటరీ బైకానీ శ్రీశైలం, ట్రెజరర్ ముద్దాపురం అభిజ్ఞ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కంది లోకేష్, వెంకట్రావు, కు అవార్డు అందించి, ఘనంగా సన్మానించింది. ఎన్నో సంవత్సరాలుగా పేద ప్రజలకు సంస్థ తరఫున వీలైనంత ఆర్థిక సాయం అందిస్తూ వస్తున్నట్లు శ్రీశైలం యాదవ్ తెలిపారు. అవార్డు అందించిన ఓకే టీవీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సేవలో మరింత ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

## మాదిగ శాసనసభ్యులకు మంత్రి పదవి కేటాయించాలి

ఆదిలాబాద్ మర్చి 26 ( నిజం చెపుతాం ) : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో తెలంగాణ మాదిగ జేఏసీ కమిటీ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించినందుకు మరొకసారి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వారి క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు అయితే ఇప్పటి వరకు మాదిగ సామాజిక వర్గం వారికీ మంత్రి పదవి కేటాయించలేదని అందువల్ల త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగ శాసనసభ్యులలో ఒకరికి మంత్రి పదవిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు గతంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాదిగలకు మంత్రి పదవి ఇచ్చినట్టే ఇచ్చి లాక్కొని అవమానపరచడం జరిగిందని ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా అన్ని విషయాలలో మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని చెప్పిన మాటకు కట్టుబడి ప్రస్తుతం జరగబోయే మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా మాదిగలకు చోటు కల్పించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారికి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది అని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

### - మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి



నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 26(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలంలోని రాచాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నీలి రాములు కుటుంబాన్ని మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఐదువేల రూపాయలకు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని రకాల అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నారాగౌడ్, నాయకులు కిరణ్ ఠాగూర్, బన్నెబోయిన పోశెట్టి, పోశెట్టి, ముత్తన్న, రవీందర్, రాజశేఖర్, రాకేష్, ముత్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పనితీరు అస్త వ్యస్తం



### - సంక్షేమ పథకాల అమల్లో జాప్యం...
### - ప్రజల దృష్టిలో చిన్నచూపు... దేవరకొండ శ్రీనివాస్

మాడ్గుల మార్చి 26(నిజం చెపుతాం):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారత్యంలో ప్రతిష్ఠాత్మకంగా గ్రామాలలొ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందించేందుకు మార్గదర్శకాలు రూపొందించిన మాడుల మండలంలోని వివిధ శాఖల అధికారుల అలసత్వం వల్ల గ్రామాలలొ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని సుద్ధపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ వాపోయారు.మంగళవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ సుద్ధపల్లి గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అన్ని ప్రజలకు అందించేందుకు ప్రోసిడింగులు ఇచ్చిన ఇప్పటివరకు ఏ పథకం సంపూర్తిగా నడవడం లేదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలోనూ సంబంధిత శాఖల అధికారులే నివేదికలు ఇచ్చిన ఇప్పటివరకు లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణంలో అలసత్వం వహించడం వల్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామని అదేవిధంగా రేషన్ కార్డుల జారీలో అధికారుల తప్పిదాల వల్ల మైనర్ లైన పిల్లల పేరిట రేషన్ కార్డులు మంజూరు కావడం వల్ల ప్రజల ముంగిట అబాసు పాలవుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జరిగిన తప్పిదాలను సరిచేయాలని మండల కార్యాలయాల వద్దకు వస్తే అధికారులు ఎవరు సమయపాలన పాటించడం లేదని తమ ఇష్టానుసారంగా విధులకు వస్తు తమ పరిధిలోకి రాదంటూ ఒకరిపై ఒకరు నెట్టుకుంటున్నారే తప్ప పనులు చేయడం లేదని ఆయన వాపోయారు.ఇప్పటికైనా అధికారులు మారకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు.హా

## ఇండ్ల స్థలలు, హైల్త్, కార్డులు , ఇన్సూరెన్స్ జర్నలిస్టులకు అందజేయాలి

### - ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్
### - టీయూడబ్ల్యుజే ఐజేయు నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 26 (నిజం చెపుతాం)గత ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి జర్నలిస్టులకి హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లకు నియోజవర్గ ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని టియూడబ్ల్యూజే ఐజేయూ నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య అన్నారు. బుధవారం రోజు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లల్లో అవకాశాలు ఇవ్వాలని, నియోజవర్గ ఎమ్మెల్యేగా గెలిస్తే ఇండ్ల స్థలాలు ఇళ్లు కట్టిస్తామన్న ఎమ్మెల్యేల మాటలు కూడా నిలబెట్టుకోవాలని అన్నారు. నిర్మల్ ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇండ్లు నిర్మాణం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలని కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మండలాలలో జర్నలిస్టులు గా పనిచేస్తు, మండలంలోని వేరువేరు గ్రామాలకు చెందిన వారై ఉంటారని, అందరికీ ఒకే దగ్గరగా మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇళ్లల్లో ఒకటి రెండు గృహాలను జర్నలిస్టుకు అందజేయడం ప్రజా ప్రతినిధులకు అధికారులకు పెద్ద సమస్య కాకూడదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి సొంత గ్రామాలలో జర్నలిస్టు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి కచ్చితంగా మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై స్థానిక ఇన్చార్జి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తో చర్చించి ఇళ్లస్థలాల పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, జర్నలిస్టు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చ విధంగా కృషి చేయాలన్నారు.

## ప్రతి కూలికి ఉపాధి హామీ పని కల్పించాలి



### - ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి.
### ు డిఆర్డిఓ ఇన్చార్జి శ్రీనివాస్

నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 26, (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలంలోని రాచాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా డిఆర్డిఓ ఇంచార్జ్ శ్రీనివాస్ ఫీల్డ్ లో విస్తృతంగా పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఈ పనిని ప్రతి ఒక్కరికి కల్పించాలి. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పని లో పాల్గొనాలి, మరియు పనికి తగ్గ వేతనం కూలీలకు కల్పించాలి. మరియు పని ప్రదేశంలో వేసవి కాలానికి అనుగుణంగా షెడ్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. నర్సరీలు బాగా ఉ ండాలని, వేసవి తగిన నీరు అందించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో వంద శాతం ఇంటి పన్నులు వసూలు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాథోడ్, డిఆర్పి గంగ ప్రసాద్, ఎంపీ ఓ అమీర్ ఖాన్, ఏపీఓ ప్రమీల, టి ఏ భీమ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ మరియు సంబంధిత సిబ్బంది, గ్రామస్తులు, కూలీలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 26 (నిజం చెపుతాం)బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్ అధికారుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. వివిధ జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలంతా అన్ని పండుగలను కలిసికట్టుగా సహోదర భావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల సారం ఒకటేనని, ప్రజలంతా కలిసికట్టుగా ఉంటూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. సమాజ సేవ, దయాగుణం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 26 (నిజం చెపుతాం)బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్ అధికారుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. వివిధ జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలంతా అన్ని పండుగలను కలిసికట్టుగా సహోదర భావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల సారం ఒకటేనని, ప్రజలంతా కలిసికట్టుగా ఉంటూ దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. సమాజ సేవ, దయాగుణం వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. ముస్లింలకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి



హుజూర్ నగర్ నిజం చెపుతాం న్యూస్ మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ఈనెల 28వ తేదీన కోదాడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ కోరారు. లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఏర్పాటుచేసిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూక్యాన్సర్ లక్షణాలు శరీరంలో చాలా రకాలుగా వుండ వచ్చునీ కానీ కొన్ని సాధారణ లక్షణాలు నిరంతర అలసట, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, జ్వరం, రాత్రివేళ చెమటలు, మరియు శరీరంలో ఏదైనా భాగంలో గడ్డలు లేదా వాపు స్త్రీలలో రొమ్ములలో గడ్డలు,రొమ్ములలో నొప్పి, కొన్ని సందర్భాల్లో, లైంగిక సంబంధం తర్వాత రక్తం రావడం, యోని నుండి దుర్వాసనతో కూడిన పీచు పదార్థం రావడం, నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు గర్భాశయ క్యాన్సర్ లక్షణాలు గాను, నోటిలో గాయాలు ,నోటిలో వాపు,మింగడంలో ఇబ్బందులు వున్న క్యాన్సర్ లక్షణాలుగా భావించి మీకు అందుబాటులో ఉన్న ఆశా కార్యకర్తలను సంప్రదించి 28న కోదాడ నిర్వహించే క్యాన్సర్ వైద్య శిబిరానికి రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ శ్రీ ప్రియ సిహెచ్ఓపద్మ, నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరి,ఎరగాని శివ ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు

# పేద ఆర్యవైశ్యులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ లక్ష్మణ్ గుప్తా**



గరిడేపల్లి మార్చి 26 (నిజం చెపుతాం) పేద ఆర్యవైశ్యులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి కావాలని ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ లక్ష్మణ్ గుప్తా కోరారు. బుధవారం రోజు ఆయన మండల కేంద్రమైన గరిడేపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఈడబ్ల్యూఎస్ కోటాలో కొన్ని యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అగ్రకులాల్లోని పేదలకు కూడా రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన పేద ఆర్యవైశ్యులకు ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీతో బ్యాంకులో రుణాలు పొందవచ్చు అన్నారు. ఈ పథకానికి మార్చి 17 చివరి తేదీ కావడంతో పేద ఆర్యవైశ్యులు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ తో మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలోని ఆర్థికంగా వెనుకబడ్డ ఆర్యవైశ్యులు ఈ పథకాన్ని వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఆర్యవైశ్య అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ, ఈడబ్ల్యూఎస్ కోటాలో ప్రత్యేక నిధుల కేటాయింపుకు కృషి చేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్యవైశ్య పేద కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు అందజేత

కోదాడ, మార్చి 26 (నిజం చెపుతాం)కోదాడ పట్టణంలోని జి–పిఈపి సర్వీసెస్ కార్యాలయం నందు వాసవి క్లబ్ ఆర్ఎస్ పైడిమర్రి రామారావు శారద ల పెళ్లిరోజు సందర్భంగా ఆర్యవైశ్య పేద కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ విజయం కోదాడ మరియు వాసవి క్లబ్ కొమరబండ ఆర్యవైశ్య పెద్దలు పాల్గొని పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పైడిమర్రి సతీష్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సేకు శ్రీనివాసరావు, వాసవి క్లబ్ విజయం ప్రెసిడెంట్ జల్లా జనార్దన్ రావు, వాసవి క్లబ్ కోమరబండ ప్రెసిడెంట్ ఓరుగంటి శ్రీనివాసరావు,ఎర్ర కోటేశ్వరరావు, వెంపటి ప్రసాద్, చందూరు నాగమల్లేశ్వర,రంగా కోటి, హుజూర్నగర్ వాసవి క్లబ్ జెడ్ సి ఉప్పల రామ్ నరేష్, సాయి, కను[illegible]పూడి శ్రీహరి,పత్తి నరేంద్ర తదితరులు ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

# నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్...

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 26 (నిజం చెప్పుతం)బుధవారం సాయంత్రం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలించారు. హౌస్ డిజైన్, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలను చేసారు. నిర్మాణ నాణ్యతను మెరుగుపరచాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లు లేని పేదవారికి ఇండ్లను అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. అన్ని మండలాల్లో నిర్మించ తలపెట్టిన నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే



కొనసాగుతోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎంపీ డివో కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ, పట్టణ పరిధిలో ఆస్తిపన్ను వసులును వందశాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ కు ఈనెల 31 వరకు గడవు ఉన్నందున దస్తుదారులు 25 శాతం లబ్ధి పొందేలా ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వాగులు, నది పరివాహక ప్రాంతాలలో ఇసుక రీచ్ లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరు...

**- హత్య కేసులో ముగ్గురు నేరస్తులకు జీవిత ఖైదీ శిక్ష అమలు**

రూరల్ న్యూస్ చిలుకూరు, కట్టకొమ్ముగూడెం. మార్చి 26 ( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం గ్రామం ( రామాపురం) లో జరిగిన హత్య కేసు సంఘటన లో ముగ్గురు నేరస్తులకు జీవిత ఖైదీ విధిస్తూ స్పెషల్ సెషన్స్ ఎస్సీ, ఎస్టి, నల్లగొండ జిల్లా కోర్టు మంగళవారం తీర్పు ఇచ్చింది. సూర్యాపేట జిల్లా ఎస్.పి నరసింహ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం కట్ట కొమ్ముగూడెం ( రామాపురం)లో 2019 మార్చి 15 న దళితుడైన కుక్కల గోపిని అదే గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి అను వ్యక్తి, అదే గ్రామానికి చెందిన కస్తాల వెంకటరత్నం మరియు కుక్కల రేణుక ల సహకారంతో ట్రాక్టర్ తో ఢీ కొట్టి హత్య చేశాడు. ఈ విషయమై మృతుని తల్లి కుక్కల పుష్పమ్మ చిలుకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడమైనది. అందుకు వెంటనే చిలుకూరు పోలీస్ స్టేషన్ పోలీసులు స్పందించి విచారణ జరిపి నిందితుడి పై ఎస్సీ, ఎస్టీ, చట్టం కింద కేసు నమోదు చేశారు. మృతుని భార్యతో నేరస్థుడు దస్తగిరికి పరిచయం కలిగి ఉండి ఒక పథకం ప్రకారం ట్రాక్టర్ తో ఢీ కొట్టించి హత్య చేశారని నలుగురిపై కేసు నమోదు చేసి అప్పటి దర్యాప్తు అధికారి డీఎస్పీ సుదర్శన్ రెడ్డి విచారణ జరిపి నేరాభియోగ పత్రాలు దాఖలు చేశారు. 15 మంది సాక్షులు, బాధితులను విచారించిన ఎస్సీ, ఎస్టీ, స్పెషల్ సెషన్స్ నల్లగొండ జిల్లా కోర్టు జడ్జి రోజా రమణి. నిందితులు దస్తగిరి, వెంకటరత్నం, రేణుక నేరానికి పాల్పడినారని నిర్ధారించి నేరస్తులకు జీవిత ఖైదు, జరిమానా విధించారు. నేరస్థులకు శిక్షపడేలా కృషిచేసిన సిపి అఖిల, లైజన్ ఆఫీసర్ కానిస్టేబుల్ సైదులు, కోర్టు డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ రమేష్. పర్యవేక్షణ చేసిన కోదాడ డివిజన్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్



సిఐ రజిత రెడ్డి, చిలుకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సురభి రాంబాబు ను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అభినందించారు.

# ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు టి.ఎన్. స్వామి

**- ప్రధాన కార్యదర్శి బుడిగె శంకర్.**

**- కోశాధికారి సట్టు శ్రీనివాస్.**

నేరేడుచర్ల మార్చి26( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా టీ.ఎన్.స్వామి.నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా టిఎన్ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన ఈ ఎన్నికలలో పూర్తి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా అలక సైదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బుడిగె శంకర్, కోశాధికారిగా సట్టు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా యాగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా చామకూరి వీరయ్య, వనపర్తి శ్రీనివాస్, గుంజ రవీందర్, సహాయ కార్యదర్శులు గా యారవ సురేష్, దేవులపల్లి శంకరాచారి, తునికి పాటి బాలకృష్ణ, ముఖ్య సలహాదారులుగా దొంతి రెడ్డి కరుణాకర్ రెడ్డి, మానుకొండ రామ్ రెడ్డి, పర్వతం పరమేష్ రావుల రాజు, కార్యవర్గ సభ్యులుగా కొణతం అనిల్ రెడ్డి, కంభం సీతారాంరెడ్డి, రావిరాల యుగంధర్, పారుపల్లి సుధీర్, ఒగ్గు సతీష్,లు







ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎంపిక పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ.జే.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# క్రామేడ్ బోమ్మగాని ధర్మ బిక్షం వర్ధంతి ఘనంగా నిర్వహించారు

హుజూర్ నగర్ మార్చి 26 నిజం చెపుతాం న్యూస్ సందర్భంగా ఐ ఎన్ టి యు సి అనుబంధ కల్లుగీత కార్మిక సంఘం పాలకుర్తి లాలుగౌడ్ అధ్వర్యంలో స్థానిక ఇందిరా భవన్ లో నివాళ్ళు అర్పించిన గౌడ నాయకులు.. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య పట్టణ గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు క్రిష్ణ గౌడ్ మాట్లాడుతూ


దున్నేవాడికే భూమి' తోపాటు గీసే వానికే చెట్టు' నినాదమిచ్చి గీత కార్మికుల సంక్షేమానికి కృషిచేసిన మహనీయులు ప్రజల మనిషి, స్వాతంత్ర్య సమరయోధులు, గొప్ప కమ్యూనిస్టు నాయకులు, తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులు, అహర్నిశలు తన చివరి శ్వాస వరకు ప్రజల అభ్యున్నతి కోసం నిర్విరామంగా కృషి చేసి, భవిష్యత్ తరాలకు గొప్ప మార్గదర్శిగా నిలిచిన మహనీయులు క్రామేడ్ బోమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ కి వర్ధంతి నివాళులు అని అన్నారు ఈకార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పండ్ల హుస్సేన్ గౌడ్... బ్లాక్ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బంటు సైదులు గౌడ్.. కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు అధ్యక్షులు దోంతగాని జగన్ గౌడబిసి సంఘం నాయకులు గండు అర్జున్ గౌడ్ బాలబోయిన వివేక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ్యానికి తీరని లోటు

**- నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ శ్రావణ్ కుమార్**

– కోదాడ రూరల్ న్యూస్ , మార్చి 26( నిజం చెపుతాం )క్రైస్తవ ప్రబోధకుడు, గ్రంథాల పరిశోధకుడిగా పేరొంది హైదరాబాద్ నగర కేంద్రంగా చేసుకొని ప్రపంచవ్యాప్తంగా సువార్తికుడిగా పని చేస్తున్న పగడాల ప్రవీణ్ మంగళవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో రాజమండ్రి సమీపంలో మరణించడం క్రైస్తవ లోకానికి తీరని లోటని కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ డాక్టర్ కె. శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణ కేంద్రంలో ప్రధాన కూడలి అయిన వై.జంక్షన్ లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ కె. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రవీణ్ పగడాల మృతి రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాదు గాని ప్రపంచ వ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఇది మత ఛాందసవాదులు చేసిన కుట్రలో భాగమేనని



ఆయన దుయబట్టారు. పగడాల ప్రవీణ్ మృతిపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసులు సమగ్ర విచారణ జరిపి, ప్రవీణ్ హత్యకు కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిణామాలు మరల పునరావృతం కాకుండా రాష్ట్రంలో క్రైస్తవ మందిరాలకు క్రైస్తవ పాస్టర్లకు తగు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్




ప్రెసిడెంట్ కె. జోసఫ్, జిల్లా క్రైస్తవ మీడియా కన్వీనర్ జె జె శామ్యూల్ సన్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ నాయకులు పంది తిరుపతయ్య, గుండెపొంగు రమేష్, పి. పాల్ చారి, షేక్ కొర్నేలి బాబు, రాము జెకర్యా, రామారావు, దానియేలు, శామ్యూల్ పీటర్, సైమన్, రాజేష్, ఆమోసు, గాబ్రియేలు ఆయా మండలాల క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

## దప్పు దత్తసాయి ని సన్మానించిన ఉప్పల్ ఎస్సీ మోర్చా ఎమ్మార్పీఎస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 26 (నిజం చెబుతాం)భారతీయ జనతా పార్టీ చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులుగా నియమితులైన దప్పు దత్త సాయి మాట్లాడుతూ ఆత్మీయతతో నాకు శుభాకాంక్షలు తెలియజేసి నన్ను సన్మానించిన బిజెపి ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీ మోర్చా నాయకులకు ఉప్పల్ నియోజకవర్గ ఎం ఆర్ పి ఎస్ నాయకులకు,నా దళిత జాతి పెద్దలకు, సోదరులకు, అందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు మీ యొక్క సపోర్ట్ ఎల్లవేళలా ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు,

# ప్రజలకు మేలు జరిగే అంశాల్లో ఎన్ని ఇబ్బందులు ఎదురయినా వెనక్కి తగ్గేది లేదు

**- ఏనుగు సుదర్శన్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 26 (నిజం చెబుతాం)తన స్వగ్రామం ఆవుషాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పోస్ట్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో ఆవుషాపూర్ మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చెందర్ రెడ్డి ఘట్కేసర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్ తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదాదాపు రెండు సంవత్సరాలుగా నూతన పోస్టాఫీసు ఏర్పాటు కొరకు నేను చేస్తున్న కృషిని ఓర్చుకోలేని అనేకమంది అనేక రకాలుగా ఆపే కుట్రల ఫలితమే రెండు సంవత్సరాల పూర్వమే ఏర్పాటు కావాల్సిన పోస్టాఫీసు ఇప్పటికీ ప్రారంభం అయ్యింది, ప్రజలకు సేవ చేసే ఉద్దేశంతోనే రాజకీయాల్లో కొనసాగుతున్న నాకు ఎవరెన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. ఇప్పటికే మా వైఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సమీప గ్రామాలైన కొర్రెముల,ఏదులాబాద్ లలో సొంత నిధులు వెచ్చించి ఆడ



పిల్లల భవిష్యత్ బంగారంగా మలిచే పథకం సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను ఏర్పాటు చేయించడం జరిగింది.అదే తరహాలో ఔషాపూర్ లో కూడా తమ ట్రస్ట్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్క బాలికకు పోస్ట్ ఆఫీసు ఖాతాలను సొంత ఖర్చులతో తెరిపించడం జరగుతుంది.ఈ కార్యక్రమంలో సీనియర్



సుపరిండెంట్ సుబ్రమణ్యం,డిప్యూటీ సుపరిండెంట్ శ్రీనివాస్ అసిస్టెంట్ సుపరిండెంట్ వెంకన్న,పోస్ట్ మాస్టర్ శ్రీశైలం సుధాకర్ రెడ్డి మరియు యోశన్ ఎఎస్పీ విష్ణు జ్యోతి మాజీ సర్పంచ్ రమేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ వర్క్స్ డీజీఎం కు వినతి పత్రం- బి.జె.ఆర్ కాలనీవాసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, మార్చ్ 26 (నిజం చెబుతాం)జమ్మిగడ్డ ప్రాంత బి.జె.ఆర్ కాలనీలో గవర్నమెంట్ హాస్పిటల్ పక్కనే ఉన్న రోడ్ నెంబర్ 19 లో తాగునీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల ఆవేదన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకుపోగా... ఎమ్మెల్యే డీజీఎం తో మాట్లాడి మంచినీటి సౌకర్యం కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో బి.జె.ఆర్ కాలనీ వాసులు ఎస్.ఏ.రహీం, గగన్ కుమార్, నర్సింహ్మా చారి, రవి నాయక్ నాగేష్ ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ని (కైలాసగిరి హౌసింగ్ బోర్డ్) కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇందుకు అనుగుణంగా డీ.జీ.ఎం స్పందిస్తూ మంచినీటి సౌకర్యానికై తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేస్తామని తెలపడం జరిగింది.

## రంజాన్ తోఫాను ముస్లిం సోదరులకు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 26 (నిజం చెబుతాం)మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఆరు మసీదులకు రంజాన్ సందర్భంగా ప్రభుత్వం తరపు నుండి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయుట కొరకు విడుదల చేసిన రెండు లక్షల రూపాయలను ముస్లిం పెద్దల సమక్షంలో సమానంగా పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఎండి బాషిత్ ఖాన్, ఎండి అల్తాఫ్, ఎండి మునీర్, ఎండి అక్బర్ ఉస్మాన్ ఈ గని మసీద్ అధ్యక్షులు ఎండి జాకీర్ అలీ, మసీద్ ఈ జమాల్ అధ్యక్షులు ఎండి నయీమ్ , జమా మసీద్ అధ్యక్షులు ఎండి హబీబ్ ఖాన్, జనరల్ సెక్రెటరీ ఎండి హఫీజ్, జమా మసీద్ ఈ అష్రఫ్ అధ్యక్షులు ఎండి హుస్సేన్,



జనరల్ సెక్రెటరీ ఎండి ఖాసిం, మహమ్మదీయ మసీద్ అధ్యక్షులు ఎండి అక్బర్, ఈద్గా మసీద్ అధ్యక్షులు ఉమర్ ఇతర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి



**- చౌటుప్పల్ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు**

చౌటుప్పల్,మార్చి 26(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో కళ్ళు గీత సమస్యలపై పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,మాజీ పార్లమెంట్ సభ్యులు, నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన యోధుడు బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తుల లక్ష్మయ్య గౌడ్ తోర్పునూరి వెంకటేశం గౌడ్,మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,తోర్పునూరి మల్లేష్ గౌడ్,మోగుదాల రమేష్ గౌడ్,సందగళ్ళ విజయ సతీష్,బొడిగె బాలకృష్ణ గౌడ్,సుర్వి నరసింహ గౌడ్, ఊడుగు మల్లేష్ గౌడ్, మారగోని అశోక్ గౌడ్,చెరుకు లింగస్వామి గౌడ్,తోర్పునూరి రవి గౌడ్,ఉష్కాగుల నాగరాజు గౌడ్,తోర్పునూరి లింగస్వామి గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,మామిడి శివ,ఊడుగు రమేష్ గౌడ్,పల్చం కిరణ్,చెరుకు అశోక్,కాసుల వెంకటేశం,మునుకుంట్ల జంగయ్య,చింతకింది గణేష్,ఏర్పుల రవి,ఊడుగు కృష్ణ గౌడ్,గుండు రాజు,అంతటి రాజేష్,మోగదాల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే ను కలిసిన సైనిక్ పురి సీనియర్ సిటిజెన్ వాకర్స్ అసోసియేషన్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 26 (నిజం చెబుతాం) ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్ పురి లోని తన నివాసంలో టిఆర్ఎస్ నాయకులు నవీన్ గౌడ్ అద్వర్యం లో సైనిక్ పురి సీనియర్ సిటిజెన్ వాకర్స్ అసోసియేషన్ వారు మర్యాద పూర్వకంగా కలిసి జిహెచ్ఎంసి పార్క్, కాప్రా నందు టాయిలెట్స్ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. వెంటనే జిహెచ్ఎంసి అధికారులు తో మాట్లాడి తక్షణమే నిధులను మంజూరు చెయ్యాలని ఆదేశించడం జరిగినది. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని అన్నారు.నియోజక వర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో %దీ=హా% పార్టీ నాయకులు నవీన్ గౌడ్ సైనిక్ పురి సీనియర్ సిటిజెన్



వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ టీ రమేష్ బాబు, ఆర్గనైసింగ్ సెక్రటరీ రామారావు, జాయింట్ సెక్రటరీ సుధాకర్ రావు, కోశాధికారి రాజేందర్, రమేష్, శ్రీనివాస్ రాజు, రాములు, శ్రీ సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుక నగర్ శివాలయం పునర్నిర్మాణం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 25 (నిజం చెబుతాం) ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమానికి మొదటి స్లాబ్ కి కావలసిన కాంక్రీట్ ఆర్ ఎం సి ని బండారి లక్ష్మారెడ్డి సొంత నిధులతో ఇప్పిస్తున్నారు, అదేవిధంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మొదటి స్లాబ్ కి కావలసిన స్టీల్ మొత్తాన్ని తమ సొంత నిధులతో సమకూరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొనడం జరిగినది.



## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, చక్రిపురం నూతన కార్యవర్గం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చ్ 26 (నిజం చెబుతాం)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్ పురి లోని తన నివాసంలో నూతనముగా ఏర్పాటు అయిన రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం వారు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నూతనంగా ఏర్పాటు అయినా రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గమును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు, నూతనంగా ఏర్పాటైన కార్యవర్గం వారు రెడ్డి కాలనీ ని అభివృద్ధి చేయవలసిందిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కోరారుఈ విషయం పై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని అన్నారు.నియోజక వర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మహేష్ గౌడ్ రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్



అధ్యక్షులు బూమ్ రెడ్డి, సెక్రటరీ వెంకటరామిరెడ్డి, ట్రెజరర్ జీవన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ యలమారెడ్డి, సిహెచ్ సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సతీష్, కృష్ణారెడ్డి అమరేందర్ రెడ్డి సత్యనారాయణ ఉపేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై అవగాహన కల్పించిన సీఐ



వలిగొండ మార్చి 26 (నిజం చెపుతాంమండల కేంద్రంలో బుధవారం రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు వేసవి కాలంలో దొంగతనాల నివారణ గురించి ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాత్రి సమయాలలో ఆరుబయట నిద్రించేటప్పుడు ఒంటిపై విలువైన ఆభరణాలు ధరించకూడదని, ఊరికి వెళ్లే సమయాలలో ఇంటిలో విలువైన వస్తువులు, ఆభరణాలు, నగదు ఉంచకూడదని, బ్యాంక్ లాకర్ లో లేదా భద్రమైన చోట దాచుకోవాలని అన్నారు. ఇంటిలో సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకొని డివిఆర్ ని రహస్య ప్రదేశాలలో భద్రపరచుకోవాలని సూచించారు. ఎవరి మీదనైనా అనుమానం వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 100 /112 కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. బ్యాంక్ అకౌంట్, ఎటిఎం కార్డు ,ఓటిపి వివరాలు ఎవరికీ చెప్పొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎస్సై వి యుగేందర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాలొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 26 (నిజం చెబుతాం)ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన వ్యక్తిగత సహాయకుడు ఆలేటి సంధ్య రమేష్ దంపతుల కుమారుడు నిహాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకలు స్వాగత్ కన్వెన్షన్ మల్లాపూర్ లో జరిగాయి ఈ వేడుకలో పాల్గొని బాబుని ఆశీర్వదించడం జరిగింది

## బొబ్బిళ్ళ కనకయ్య-లక్ష్మమ్మ 35వ వర్ధంతి

- అమ్మ నాన్న అనాధాశ్రమంలో అన్నదానం

చౌటుప్పల్,మార్చి 26(నిజం చెపుతాం):చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన బొబ్బిళ్ళ కనకయ్య- లక్ష్మమ్మ ల 35వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు, కుమార్తెలు,మనవళ్లు మనవరాళ్లు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో 600 మంది అనాధలకు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా నాన్న,అమ్మ 35వ వర్ధంతి సందర్భంగా అనాధలకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు.ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ళ కనకయ్య కుమారులు బొబ్బిళ్ళ శ్రీరాములు,బొబ్బిళ్ళ ధణేష్,బొబ్బిళ్ళ వెంకటేశం,వారి మనవళ్లు బొబ్బిళ్ళ కాళేశ్వర్,బొబ్బిళ్ళ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాటర్ ఫిల్టర్ బహుకరణ

మోటకొండూరు: మార్చి26(నిజం చెపుతాం)కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మోటకొండూరు మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా పేదలకు వివిధ సంస్థలకు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మోటకొండూరు మండలం ఎస్సై ఉపేందర్ యాదవ్ అభినందించారు.అనంతరం మోటకొండూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో వాటర్ ఫిల్టర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సేవే పరమావధిగా సామాజిక సేవలతో పాటు పేద కుటుంబాలకు ఆసరాగా అండగా నిలుస్తున్న ఫౌండేషన్ చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి సేవలు మరింత విస్తరించాలని అన్నారు. కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసి మోటకొండూరు ఎస్ఐ. నాగుల ఉపేందర్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభం చేయించారు